జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 24 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 77 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారీ నజరానా..

**కేంద్రానికి భారీగా డివిడెండ్**
**2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ**

ముంబై,మే 23(ప్రజాజ్యోతి): కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది.

మిగతా1 2లో..

## భారత గగన తలంపై నిషేధం పొడిగింపు

పాక్ విమానాలకు మరో నెల నో ఎంట్రీ

న్యూఢిల్లీ,మే 23(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ దేశానికి చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్రం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగుస్తున్న వేళ

మిగతా 2లో..

# నిధులు తీసుకొస్తా

## రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి,మే 23(ప్రజాజ్యోతి): ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి

మిగతా 2లో..





# రష్యాకు భారత.. ఎంపీల బృందం

కనిమొళి సారథ్యంలో మాస్కో చేరిక

మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం

న్యూఢిల్లీ,మే 23(ప్రజాజ్యోతి): భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళ్లుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం

మిగతా 12లో..

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

- ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తిలేదు
- ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

న్యూఢిల్లీ,మే 23(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ది చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారుదేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం

మిగతా 12లో..






## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

**సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు**

హైదరాబాద్,మే23(ప్రజాజ్యోతి): 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పన మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు..

మిగతా 12లో..

# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా?
- తప్పుచేయకుంటే విచారణకు రావాలి
- భారాస తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో

మిగతా 12లో..



## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

- డాడీ.. డాటర్ వ్యవహారంతో మాకేం పని?
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా
- కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్
- కవిత లేఖ డ్రామా వెనుక రేవంత్ : రఘునందన రావు

హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని

మిగతా 2లో..

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

**రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్**

హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి

మిగతా 12లో..

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక
- బెంగుళూరులోనూ కరోనా కలకలం
- తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్



విజయవాడ/హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు.

మిగతా 12లో..

## అవును నేనే లేఖ రాసా..

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న?
- కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల

మిగతా 12లో..

# సంపాదకీయం

## చిన్న గల్లీలు.. పెద్ద ప్రమాదాలు!

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంతరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# మైసూర్ పాక్‌లో.. పాక్ మాయం !

## ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక

## మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం

జయపుర,మే 23(ప్రజాజ్యోతి): మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి.



చివరన అన్నింటికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు.

రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు-.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్సానుంది.

# నిధులు తీసుకొస్తా

మొదటిపేజీ తరువాయి..

తప్పించామని.. రైతు భరోసా పథకం



అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు.

మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి



వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఊర, కఙః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# భారత గగన తలంపై నిషేధం పొడిగింపు


మొదటిపేజీ తరువాయి..

నిషేధాన్ని పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 23 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తాజాగా వెల్లడించింది. ఈ మేరకు పౌరవిమానయాన శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం పాకిస్థాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలతోపాటు-, ఆ దేశ సైనిక విమానాలు, లీజుకు తీసుకున్న విమానాలు కూడా భారత గగనతలంలో ప్రవేశించడానికి వీల్లేదు. భారత్ విమానాలపై విధించిన నిషేధాన్ని గురువారం పాకిస్థాన్ పొడిగించిన నేపథ్యంలో భారత్ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ విమానాలు తమ గగనతలం వినియోగించకుండా ఏప్రిల్ 23న పాకిస్థాన్ నిషేధం విధించింది. అక్కడికి వారం రోజుల తర్వాత భారత్ కూడా పాక్ విమానాలపై నిషేధం విధించింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం ఒక నెల కంటే ఎక్కువ రోజులు గగనతలం వినియోగించకుండా అడ్డుకోవడం కుదరదు. దీంతో ఇరుదేశాలూ నిషేధం గడువును పొడిగించాయి.

# భారీ నజరానా..

మొదటిపేజీ తరువాయి..

2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07




కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ కేంద్రానికి చెల్లిస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు.

కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు. ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ- ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం



వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు- అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# భారతీయ కళలకు అంతర్జాతీయ గుర్తింపు

ముంబై,మే 23(ప్రజాజ్యోతి): న్యూయార్క్ నగరంలో 'నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్' కార్యక్రమాన్ని జరపనున్నట్లు రిలయన్స్ అధినేత ఆర్యనీతా అంబానీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. భారతీయ కళలను పరిక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, పంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు- నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సహంగా ఉందని అన్నారు.

# 8లక్షల లంచం డిమాండ్

హైదరాబాద్,మే 23(ప్రజాజ్యోతి): జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. బిల్లింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగు తున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు- అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది. ఎవరైనా అధికారులు లంచం తీసుకునేటప్పుడు దొరికితే అంతే సంగతులు. వారికి సంబంధించిన డేటా మొత్తం తీసి వారి ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లంచాలు తీసుకున్న అధికారి ఆదాయం ఎం? ఆదాయానికి మించి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ విట్టాల్ రావు ఆస్తులు ఎక్కడ ఉంటే అక్కడ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. త్వరలో పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు - కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే23, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అరత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ తేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బాక్సర్లు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 23, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలో మే 24 నుంచి 26 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, బాల, బాలికల బాక్సింగ్ పోటీలకు నిర్మల్ జిల్లా నుండి పలు విభాగాలలో క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్-17 కేటగిరీలో నికిత (44-46), అక్షిత (46-48), కీర్తన (48-50), అభినయ (52-54), శ్రావణి (58-60) ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అండర్-14 కేటగిరీలో దీక్షిత్ (40-42), కృషి రెడ్డి (42-44), శౌర్యన్ రెడ్డి (48-50) అలాగే అండర్-17లో అభిలాష్ (44-46) బరువులలో పాల్గొననున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ, కోచ్ స్వామి తెలిపారు. జిల్లాను గర్వపెట్టేలా ఈ క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, బాక్సింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్, కార్యవర్గ సభ్యులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 23, (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టరేట్‌కు ప్రజలకు, అధికారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించింది. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ఈ సర్వీసు నడపనున్నట్టు అధికారులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహాలక్ష్మీ గుడి పరిసర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రజలకు ఈ సర్వీసు ఉపయుక్తంగా మారనుంది. ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**బోథ్, మే 23 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని కౌట -బీ గ్రామానికి చెందిన పడిగేల చిన్న భీముడుకు చెందిన గేదె శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు బాధితుడు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా గాలులతో కూడిన వర్షాల కారణంగా గ్రామ సమీపంలోని పంట పొలాల మీదుగా వెళ్తున్న 11కేవీ విద్యుత్ లైన్ కు చెందిన తీగలు తెగి క్రింద పడిపోయాయి. ఎప్పటిలాగే మేతకు వెళ్లిన గేదె కు ఈ వైర్లు తగిలి మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన గేదె విలువ సుమారు 70వేల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశారు.

# సమాజ నిర్మాణంలో విద్యార్థులను నిలిపేదశలో ఉపాధ్యాయులదె కీలకపాత్ర

**- ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో**

**- ఖానాపూర్ ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**




**ఖానాపూర్ మే 23 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులను సమ సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని లక్కారంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5రోజుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనీ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమస్యల పరిష్కారం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల వెలువడిన సివిల్ ఫలితాల్లో 76వ ర్యాంకు సాధించి సత్తా చాటిన సాయి చైతన్య తల్లికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్య వల్లనే మనిషికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సాహించేది లేదు

**- ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



**ఖానాపూర్ మే 23 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. నిర్మల్ జిల్లా కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ వద్ద జరిగిన రైతు ధర్నా సంఘటనను కొందరు కావాలని ప్రత్యక్షంగా ఎమ్మెల్యేను తట్టుకునే చేతకాక సోషల్ మీడియా ఇతరత్రా దాంట్లో వక్రీకరించి పోరు బిడ్డ ఆదివాసి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారురైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే పై ఇష్టారాజ్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. రైతులపై ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఒక ప్రధాన పత్రికలో వార్తలు రాయించడం వారి అవివేకానికి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, తడిసిన వడ్లు కూడా కొనుగోలు చేసి రైతులను కడుపులో పెట్టుకుంటామని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ కలెక్టర్ తో పాటు వ్యాఖ్యానించి భరోసా కల్పించారు తప్ప ఎక్కడ కూడా కించపరిచే మాటలు మాట్లాడలేదని అన్నారు ఆదివాసి జిల్లా పార్టీ చైర్మన్ భానోత్ గోవింద్ భవిష్యత్తులో ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదని ప్రకటనలో హెచ్చరించారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చలించని విద్యార్థిని తేజస్విని

**- ఖానాపూర్ జ్యోతిబాపూలే 10లో టాపర్‌గా 572 మార్కులతో నిలిచి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**- పవర్ రామారావు పటేల్‌లచే ప్రశంస**




**ఖానాపూర్ మే 23( ప్రజా జ్యోతి) :** తల్లిదండ్రుల్ని కోల్పోయిన చదువులో రాణించి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన చిన్నారి మంత్ర రాజ్యం తేజస్విని అభినందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ వివరాల్లోకి వెళితే మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ పాఠశాలలో %ఐఖ్రు%-2025 సంవత్సరంలో మొత్తం 600 మార్కులకు గాను 572 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని మంత్ర రాజ్యం తేజస్విని శుక్రవారం సాయంత్రం నిర్మల్ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి ఆహ్వానించారు నిర్మల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ చేతులమీదు అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గౌరవ అతిథులుగా నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముధోల్ శాసన్ సభ్యులు రామారావు పటేల్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు. మంత్రారాజ్యం తేజస్విని పదవ తరగతి చదువుతున్న సమయంలోనే తల్లిదండ్రులు కొన్ని నెలల క్రిందట ఒకరి తర్వాత ఒకరు అకాల మరణంతో స్వర్గస్తులైనా ,ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో మనో ధైర్యాన్ని కోల్పోకుండా దృఢ సంకల్పం తో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి పట్టుదలతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన తేజస్విని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు అన్నారు ఖానాపూర్ జ్యోతిబాపూలే ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం ఖానాపూర్ పట్టణవాసులతోపాటు కుటుంబ సభ్యులు ఆమె మనో ధైర్యాన్ని అభినందించారు భవిష్యత్తులో ఇదే పట్టుబలతో పట్టుదలతో పంచలించలిగా ఎదగాలని పలువురు ఆశీస్సులు అందజేశారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన




**బోథ్, మే 23 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని రెండ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ అందరు భక్తి మార్గంలో నడుచుకోవాలని ఆధ్యాత్మికతతోనే మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, బీ ఆర్ ఎస్ రైతు మండల సంఘం అధ్యక్షుడు బోడ్డు శ్రీనివాస్, బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్,మాజీ మార్కెట్ డైరెక్టర్ గంగారాం, మనోహర్, బాపురావు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**- కలల సాకారానికి శ్రమించాలి - ఎమ్మేల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే23, (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ ఉద్ఘాటించారు. నిర్మల్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయంలో పదవ తరగతిలో జిల్లాలో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థుల కోసం శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రణాళిక ప్రకారం శ్రమించాలన్నారు. భవిష్యత్తు కలలను కని వాటిని సహకారం చేసుకోవడానికి నిరంతరం పరిశ్రమించాలన్నారు. దీనికి పాఠశాల విద్య పునాది అవుతుందని పలు విషయాలను వివరించారు. ప్రస్తుతం కష్టపడి చదివే విద్యార్థులకు ఎన్నో అవకాశాలు తమ ముందు ఉన్నాయని పేర్కొన్నారు. తమ సామాజిక, ఆర్థిక, కుటుంబ సమస్యలకు కృంగిపోకుండా వాటిని అధిగమించి శ్రమిస్తే ఉన్నత జీవితాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు. కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఉత్తమ ఫలితాల సాధనలో ప్రణాళిక ప్రకారం శ్రమించిన ఉపాధ్యాయులను విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆమె అభినందించారు. విద్యతోపాటు క్రమశిక్షణ వినయాన్ని పునికిపుచ్చుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ , విద్యాశాఖ అధికారి రామారావు , రమణారెడ్డి, సైన్స్ అధికారి వినోద్ ,ఎ ఎస్ వో లు నర్సయ్య ,లింబాద్రి,రాజేశ్వర్ ,కరుణ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి (టిబి)నివారణకు కృషి చేయాలి

**- టీబి ముక్తభారత్ గోడ ప్రతుల ఆవిష్కరణ**

**- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ మే 23(ప్రజాజ్యోతి) :** క్షయ వ్యాధి( టిబి) నివారణకుప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఈ వ్యాధిని అరికట్టాలంటే వ్యాధి సోకిన వాళ్లు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ సిబ్బందితో కలిసి టీబి ముక్త భారత్ కు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.టీబీ వ్యాధి ఓ అంటూ వ్యాధి అని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తేనే ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు.ప్రభుత్వాలు వ్యాధి సోకిన వారికి 1వెయ్యి రూపాయలతో పాటు ఉచిత నిత్యవసర సరుకులు, గిరిజనులకు ప్రత్యేకంగా ప్రయాణ ఖర్చుల నిమిత్తం 750 రూపాయలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాధి నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోలర్ అధికారిణి డా.సుమలత, జిల్లా టీబీ కో-ఆర్డినేటర్ జాదవ్ సుదర్శన్, టీబీ సూపర్వైజర్ వెంకటేశ్వర్,అంబారావు ల్యాబ్ టెక్నీషియన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించే
# విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** పరిసరాల్లో దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని నాగవరం 5,10వ వార్డులో మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన డ్రై డే – ఫ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. వర్షపు నీరు కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పడేసిన సీసా మూతలలో నిలిచిన నీటిలో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయని అందువల్ల ఇళ్ల పై కప్పు, పరిసరాల్లో ఎక్కడా నిలువ నీరు ఉండకుండా పాటు శుక్రవారం ప్రజలు వారి ఇళ్లలో నీరు పారబోసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్లల్లో ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధుల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల వల్ల వస్తుందని అందువల్ల దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్వయంగా ఇల్లిల్లు తిరుగుతూ పారిశుధ్యాన్ని పరిశీలించారు. దోమల నివారకు తీసుకోవాల్సిన చర్యల పై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారా అని ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ ఆశ వర్కర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** వైద్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆసుపత్రి సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్స్ లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు అందుబాటులో లేకపోతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలేమనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఇకనుండి బయోమెట్రిక్ తో పాటు మ్యానువల్ హాజరు రిజిస్టర్ ప్రతినెల తన వద్దకు పంపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య శాఖలో కొత్తగా నియామకం జరిగిన తర్వాత ఎంతమంది వైద్య సిబ్బంది హాజరయ్యారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రేడియాలజిస్టులు అందుబాటులో వచ్చినందున గర్భిణీలకు టిఫా స్కానింగ్ కచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలపై చర్చిస్తూ రోగులకు అవసరందిన వీల్ చైర్ లు, కూర్చోడానికి బెంచిలు మరిన్ని కొనుగోలు చేసే విధంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ప్రతినెల 400 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యం పై చర్చిస్తూ ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి వచ్చినందున జిల్లాలో కంటి పొరలతో ఇబ్బందులు పడుతున్న వారికి శస్త్ర చికిత్సల ద్వారా వైద్యం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో చెవి, ముక్కు, గొంతు నొప్పి వ్యాధులతో బాధ పడే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఎన్ టి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మాత శిశు వైద్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను సాధ్యమైనంతవరకు త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులతో వైద్య సేవల పై వివరాలు తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు డిపార్ట్మెంటల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన బాసు హనుమంత నాయుడు
### – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు శ్రావణ్ కుమార్ వారి బృందం





**గద్వాల (ప్రజా జ్యోతి) మే 23:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 2వ రైల్వే గేట్,రైల్వే గార్డ్ ఆనందరావు ఆహ్వానం మేరకు గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాస్ శ్యామల,హనుమంత నాయుడు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు శ్రావణ్ కుమార్ మరియు వారి బృందం పాల్గొని నందరావు కుటుంబానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు
## చేయాలని డిఎంహెచ్వోని కలిసిన డాక్టర్ ప్రేమ్ కుమార్



**గద్వాల (ప్రజాజ్యోతి) మే 23:** గద్వాల జిల్లాలో ఉన్నా ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని డిఎం హెచ్ ఓ ని,కలిసి వినతి పత్రం సమర్పించిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్. గ్రామాల్లో ఉన్న ప్రజలు అనారోగ్యం గురి అవుతున్నారని వారిలో చాలా మంది కి సరియైన అవగాహన లేకపోవడం వల్ల హాస్పిటల్ కు రాకుండా తీవ్ర నష్టంకి గురి అవుతున్నారని అలాంటి వారికి స్థానిక మండల పీహెచ్ సి ద్వారా ప్రతి గ్రామంలో వివిధ రకాలైనా వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. బాలికల్లో రక్తహీనత పిల్లలు పౌష్టికాహార లోపం తో జీవిస్తున్నారని ఇటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు పంపిణీ చేయాలని అనారోగ్యం నుండి రక్షించుకునే సలహాలు సూచనలు చెయ్యాలని వృద్ధులకు ఆరోగ్యంపై అవగాహన కలుగజేయాలని ఇందుకు గాను ప్రతి మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహాయం తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని డిఎంహెచ్ ఓ డాక్టర్ సిద్ధప్పను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## వైద్య ఆరోగ్యశాఖలో లాటరీ పద్ధతిలో స్వీపర్ పోస్టుల ఎంపిక





**గద్వాల మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన(3) స్వీపర్ పోస్టుల ఎంపికను లాటరీ డిప్ పద్ధతిలో ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)నర్సింగరావు,జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక,మరియు 54 దరఖాస్తుదారుల సమక్షంలో స్వీపర్ పోస్టుల నియామకం కొరకు లాటరీ పద్ధతిలో డిప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ మహిళ యశోద(1), జనరల్ మహిళ శివమ్మ(1),జనరల్ (ఆల్) కేటగిరిలో యం.లీలావతి (1) మొత్తం ముగ్గురు(3) స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీహాఆయుష్ మరియు హోమియోపతిహోంది ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక తెలిపారు.

## మిల్లుకు వచ్చిన వడ్లు త్వరగా దించుకోవాలి
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** మిల్లుకు వచ్చిన వడ్లు త్వరగా దించుకొని లారీలు తిరిగి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ యజమానులతో వరి కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ కొనుగోలు కేంద్రాల నుండి తూకం చేసి లారీల్లో పాటించిన వడ్లను మిల్లర్లు తాలు ఉంది, దొడ్డు రకం దించుకోము అని కారణాలతో ఆలస్యం చేయడం వల్ల లారీలు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయనీ తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే వర్షాలు పడి వడ్లు మొలకెత్తిన సందర్భాలు చూస్తున్నామని అందువల్ల లారీలు మిల్లుల వద్ద ఆపుకోవడానికి వీలు లేదని హెచ్చరించారు. దొడ్డు రకం వడ్లు దించుకోము అనడానికి వీలు లేదని 60:40 శాతం సన్న రకం దొడ్డు రకం వడ్లు దించుకోవాల్సిందే అని కరాఖండిగా చెప్పారు. గత సంవత్సరం రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తే ఈసారి మూడింతలు అధికంగా వడ్లు ఉత్పత్తి అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ సీజన్ లో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఇంకా మరో 60 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అందువల్ల రైస్ మిల్లర్లు సహకరించాలని, రైతులు ఇబ్బంది పడే విధంగా వేయవద్దన్నారు. అదేవిధంగా ఇంకా కొంత మంది మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని, వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లర్లకు నోటీసులు జారి చేయాలని డి.యం ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన మార్కులతో
# ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యా బోధన జరగాలి
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యా బోధన జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులో ప్రావీణ్యత మెరుగు పరుచుకునేందుకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలకు లెక్కలు సులువుగా అర్థమయ్యే విధంగా ఏ విధంగా బోధించాలనే అంశంపై లెక్కల మాస్టర్లకు మరో ఉపాధ్యాయుడు బోధిస్తుండగా కలెక్టర్ సైతం తరగతి గదిలో కూర్చొని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థిని సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఆ విద్యార్థి పదవ తరగతిలో ఫెయిల్ అయితే ఉపాధ్యాయుడు ఫెయిల్ అయినట్లేనని భావించాలని తెలిపారు. ఈసారి పాఠశాలలో ఏ సబ్జెక్టులో అయితే విద్యార్థులు ఫెయిల్ అవుతారో అట్టి ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో పదవ తరగతిలో మెథమటిక్స్ లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని అందువల్ల మ్యాథమెటిక్ ఉపాధ్యాయులు బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలనీ సూచించారు. విద్యార్థులకు లెక్కలు అర్థమయ్యే విధంగా బోధించాలని విద్యార్థికి లెక్కలు బాగా అర్థమైతే మరే సబ్జెక్టులోను ఫెయిల్ కాదని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు చాలా ఉత్తమ ఉపాధ్యాయులు ఉంటారని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. చేయాల్సింది కేవలం పాఠశాలలో విద్యార్థులకు అంకిత భావంతో బాధ్యతగా బోధించడమే అని గట్టిగా చెప్పారు. జిల్లా విద్యా అధికారి మహమ్మద్ ఘనీ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## భూ సేకరణ పనులు
## త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పరిశీలించారు. శుక్రవారం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామాన్ని సందర్శించి జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించిన భూ సేకరణ వివరాలు,లేఅవుట్ మ్యాప్,పెగ్ మార్కింగ్ చేసిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ సర్వే పనులకు నిధుల కొరత లేకపోవడంతో,ఏ విధమైన ఆలస్యం లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఎంత మేర భూమిపై సర్వే జరుగుతోంది,ఎన్ని ఎకరాలు పూర్తయ్యాయి అనే వివరాలను స్పష్టంగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని అన్నారు. సర్వే,పెగ్ మార్కింగ్ పనులను ఒకేసారి జరపుతూ,రైతులను చైతన్యపరచి వారి సహకారంతో భూసేకరణను సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వే ల్యాండ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తయితే ఆయకట్టు విస్తీర్ణం పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,నీటి పారుదల శాఖ ఎస్.ఈ. రహీముద్దీన్,ఆర్డీవో శ్రీనివాసరావు,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**నాగర్ కర్నూల్ మే 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** శుక్రవారం నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని తూడుకుర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సర్వే నంబర్ 816 లోని ప్రభుత్వ భూములను సంబంధించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎంపీడీవో, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ క్రమంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల నిర్మాణం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ఒక కీలక ముందడుగని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యతను మెరుగుపర్చేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వసతుల కల్పనకు అవసరమైన అదనపు భూములను కూడా గుర్తించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరూ ఒకే దగ్గర విద్య నభ్యసించేందుకు విశాలమైన వాతావరణంలో



ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు సానుకూల వాతావరణం ఉండే విధంగా, విద్యుత్, నీరు, ఆట స్థలాలు, మరియు మరుగుదొడ్ల వంటి మౌలిక వసతుల ప్రణాళిక ముందుగానే సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే దగ్గర విద్యను అభ్యసించే విధంగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంతర్జాతీయ స్థాయి అనుగుణంగా నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## లా కాలేజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్డిఎమ్ లా కాలేజీ విద్యార్థులను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సన్మానించారు. ఇటీవల విడుదలైన మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన 22 మంది విద్యార్థులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వారిని శాలువాలు, మెడల్ తో ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వచ్చే ఈ లా కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

### తాండ్రపాడు గ్రామంలో ఘనంగా వాల్మీకి
## మహర్షి విగ్రహ ప్రతిష్ట దేవాలయ ప్రారంభోత్సవం

వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు.



**ప్రజాజ్యోతి మే 23(గద్వాల డివిజన్)** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మరియు దేవాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగాహాజరై కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభా వేదికపై బాసు హనుమంతు నాయుడును గ్రామస్తులు వాల్మీకి నాయకులు అభిమానులు ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహర్షి వాల్మీకి అలోచన విధానం గొప్పదనిమహర్షి వాల్మీకి సమాజానికి విలువైన గ్రంథాలూ అందించారని మహర్షి వాల్మీకి కృషి పట్టుదలకు నిదర్శనం అన్నారు. మానవ సమాజానికి విలువైన కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి ప్రముఖ పాత్ర వహించారు అని తెలిపారు. గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వాల్మీకులు కూడా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మోనేష్ డి.శేఖర్ నాయుడు ఎస్.రాము నాయుడు వెంకటేష్ నాయుడు గోవిందు ఎల్లం దొడ్డి రాజు నాయుడు రాయపురం వీరేష్ వాల్మీకి నాగరాజు శ్రీ రాములు కంగారు తిమ్మప్ప సామెలు కృష్ణ ఆంజనేయులు,మునేప్ప లింగన్న రాజు రామాంజనేయులు,నల్లగట్టు రాముడు తోపాటు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు రెడ్ క్రాస్ సేవలు...

## పరకాలలో నూతన భవనానికి భూమిపూజ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 23, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి శుక్రవారం రోజు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు పి. ప్రావీణ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, మరియు పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి. రక్తాన్ని సేకరించి భద్రపరచడమే కాకుండా, ప్రమాదాల సమయంలో, ప్రసవాల్లో, తలసేమియా బాధితులకు ఇది ప్రాణ రక్షక సాధనంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి.అలాగే కౌమార దశ బాలికల కోసం అవసరమైన ఐరన్ మాత్రలను అందించే కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరిపూర్ణ సామాజిక మార్పు కోసం యువతను స్ఫూర్తిదాయక మార్గంలో నడిపించాలి. మత్తుపదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి. ఈ భవన నిర్మాణానికి మరియు రెడ్ క్రాస్ సేవలకు నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటాదని తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బ్లడ్ స్టోరేజ్ భవనాన్ని రూ.1.5 కోట్లు అంచనా వ్యయంతో నిర్మిస్తు న్నాం. ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడు తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు పి. ప్రావీణ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొమ్మినేని పాపిరెడ్డి (ట్రెజరర్), సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా.మగంటి శేషుమాధవ్, డా.సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, శాశ్వత సభ్యులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, ఇతర పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు మీరంతా సన్నద్ధం కావాలి

- అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇల్లు
- కార్యకర్తలు ఆదర్శంగా పనిచేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్







**భీమదేవరపల్లి మే 23 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలనీ,అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇల్లు వస్తుందని, కార్యకర్తలు ఆదర్శంగా పనిచేయాలనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం ములకనురులో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైనారు. ఈ సమావేశంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు మక్సూన్, మండల కాంగ్రెస్ ఇన్చార్జి సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ, మండల, బ్లాక్, అనుబంధ సంఘాలకు దరఖాస్తులు స్వీకరించిన పీసీసీ పరిశీలకులు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మండల గ్రామ ,బ్లాక్ స్థాయి లకు యువ రక్తాన్ని తీసుకొని పార్టీని పటిష్ఠము చేయడానికి భీమదేవర పల్లిలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. అను బంధ సంఘాలకు, మహిళా సంఘాలకు, జిల్లా, గ్రామ, మండల, బ్లాక్ అధ్యక్షులకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లలి.. పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఇతర ఏ ఎన్నికల్లో అయినా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపు కోసం నాకన్న ఎక్కువ కష్టపడతా అన్నారు. రాబోయే సంస్థ గత ఎన్నికలకు మీరంతా సన్నద్ధం కావాలి తెలిపారు. ధైర్యంగా గల్లా ఎగరేసి మన కార్యక్రమాలు ప్రచారం చేపట్టాలి, గత ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు కొనసాగిస్తూనే కొత్తగా పథకాలు అమలు చేస్తున్నాం,ఆర్థిక ఇబ్బందులు ఉన్న క్రమశిక్షణతో అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కష్టపడుతున్నారు అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచుకున్నాం,కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు 500 బోనస్, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళు ఇస్తున్నాం అన్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం443 డబుల్ బెడ్ రూం లు ఇచ్చారు..అందులో కెసిఆర్ దత్తత గ్రామం ముల్కనూర్ కి 243 ,హుస్నాబాద్ టౌన్ లో 140 ,హుస్నాబాద్ మండలంలో 60 ఇండ్లు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు.. అరత ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం, ప్రజలంతా దీవించే విధంగా మన పని తీరు ఉండాలి.ధనవంతుడి కి సన్న బియ్యం..ప్రతి ఇంటికి సన్న బియ్యం అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఎక్కడికి వెళ్లినా ప్రజల దీవెన మనకు అందిస్తుంది,హాస్టల్ పిల్లలకు మెస్ చార్జీలు పెంచాం. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నాం. మహిళా సంఘాలకు సోలార్ ఇస్తున్నాం,గ్రామాల్లో మీకు అవసరమైన సీసీ రోడ్ల, తాగునీటి అవసరాలు, అభివృద్ధి పనులు చేస్తున్నాం అని తెలిపారు. హనుమకొండ జిల్లా కింద నవోదయ పాఠశాల వంగర కు తీసుకొస్తున్నాం అన్నారు. త్వరలో గౌరవెల్లి రిజర్వాయర్ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలో దేవాదుల నీళ్లు వస్తాయి అన్న మంత్రి నిరంతరం ప్రజా సమస్యల పై మీకు అందుబాటులో ఉంటున్న అన్నారు. నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన గౌరవం పెంపొందించేలా చేస్తున్నా. సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు మీరే ఇచ్చేలా చేస్తున్నా, రేపు రాబోయే ఎన్నికల్లో భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య,కెతిరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు,ఆదరి రవీందర్, గజ్జల రమేష్, సురేష్, నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ప్రెస్ కొమురయ్య, మంగ రామచంద్రం, యాట పోలు శ్రీనివాస్, చింతరాజు, సిద్ధమల్ల వెంకటేష్, రాజమౌళి, కంతుల నరేందర్, రాజిరెడ్డి, సంపత్, కృష్ణ, సుహాసిని, బొక్కల స్రవంతి,అన్నపూర్ణ, మంజుల, విజయ రెడ్డి, శ్రీలత, శారద, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు మీరంతా సన్నద్ధం కావాలి

**సిపిఐ పార్టీ ది రాజీలేని పోరాటం– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి**



**శాయంపేట మే 23 ప్రజా జ్యోతి :** జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి కోరారు.శుక్రవారం మండలంలోని పెద్ద కొడెపాక శివారు లో ఎండి అంకుశవాలి ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఐ మండల 2వ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సందర్భంగా హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి లను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైనపేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా శాయంపేట మండలంలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లాలోని రైతాంగానికి సాగునీరందించే ఎస్.ఆర్.ఎస్.పి, దేవాదుల కాలువ సమస్యలపై ఈ మధ్యకాలంలో సిపిఐ పోరాటం చేసిన ఫలితంగా రెండవ పంటకు కూడా నీళు ఇవ్వటానికి అధికార యంత్రాంగం ముందుకు వచ్చిందని తెలిపారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం జరిగిన పోరాటంలో సిపిఐదే ఉమ్మడి జిల్లాలో అగ్రగామి పాత్ర అని, గ్రామాల్లో ఉపాధి హామీ, పట్టణల్లో మున్సిపల్ వర్కర్స్, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై, నిలువనీడలేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం గుడిసెల పోరాటాలు నడిపింది సిపిఐ అని, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం సిపిఐ మండల సమితిని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బత్తిని సమాధానం, సహాయ కార్యదర్శులుగా అనుకారి అశోక్, సముద్రాల రవి, 9 మంది కార్యవర్గ సభ్యులు 18 మంది కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య, నాయకులు వల్లాల రమేష్, ఎండీ అంకుషావలి, సముద్రాల రవి, ముందది రమేష్, ఎండీ మైనొద్దిన్, సాంబయ్య, బోగి రమాదేవి, ఎండీ గౌసియా, రమాదేవి, బొంకురి కోమల, జోడు లక్ష్మీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి


**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ బ్యూరో, మే 23 (ప్రజాజ్యోతి) :**గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామియా జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి..!

- ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుకోవాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- ఉపాధ్యాయ శిక్షణ జిల్లా అధికారి సుజన్ తేజ



**సంగెం, మే 23 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమ జిల్లా అధికారి ఏఎంఓ సుజన్ తేజ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని పాఠశాలలో మంగళవారం నుండి జరుగుతున్న ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అధికారి ఏఎంఓ సుజన్ తేజ సందర్శించారు.ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి సుజన్ తేజ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే విద్యా సంవత్సరానికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుకోవాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తగు శిక్షణలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ కోర్సు డైరెక్టర్ గుగులోత్ రాము, ఎమ్మార్పీలు రాయపురెడ్డి, ఏకాంబరం, రాములు, భావన, సాంబమూర్తి, శివప్రసాద్, శ్రీనివాస్, శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్,



**శాయంపేట మే 23 ప్రజా జ్యోతి :** మండలంలోని కొప్పుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జులు చల్ల చక్రపాణి పోతు కృష్ణమూర్తిల శుక్రవారం వారి ఆధ్వర్యంలో గ్రామ శాఖను ఏకగ్రీవంగా నియమించారు. అధ్యక్షుడిగా ఏరుకొండ శంకర్ ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులు చాద రాంరెడ్డి, పిట్టల నరేష్, ఉపాధ్యక్షుడు మామిడి రవి, సహాయ కార్యదర్శి గుండా ప్రవీణ్, కోశాధికారి అలువాల భాస్కర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ని మరింత బలోపేతం చేస్తానన్నారు.అలాగే గ్రామ అనుబంధ కమిటీ ఎస్సీ, బీసీ, మైనార్టీ, మహిళా విభాగం కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో కల్లెపు వంశీ, వంగాల తిరుపతి రెడ్డి, వేములపల్లి రవీందర్, సురేష్, కొమురయ్య, శానబోయిన ఆగయ్య, గండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్‌గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాలి

**– మంత్రి పొన్నం ప్రభాకర్**



**భీమదేవరపల్లి మే 23 (ప్రజాజ్యోతి) :** కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాల ని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ కి మీకు ఏం ఒప్పందం అని సొంత కూతురు కవితనే కేసీఆర్ ను అడుగుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో బాంబులు పెట్టారని కేటీఆర్ అంటున్నారు. కేటీఆర్ అడుగుతున్నట్టు కాళేశ్వరం లో బాంబులు పెట్టినట్టు అయితే కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని ముఖ్యమంత్రి ని సీబీఐ తో విచారణ చేయించాలని కోరుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్. అధికారంలో ఉన్న వారు ప్రాజెక్ట్ లు నిర్మించడంలో విఫలం అయితే ఆ చెడ్డపేరు కాంగ్రెస్ పార్టీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు నిర్మిస్తుంది..ప్రాజెక్ట్ లు కూలగొట్టదు ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని కేటీఆర్ తెలుసుకోవాలని మంత్రి ఎద్దేవా చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలను తీసుకొని విచారణకు ఆదేశాలని ముఖ్యమంత్రి ని కోరుతున్న అన్నారు. లేకపోతే కేటీఆర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు



**భీమదేవరపల్లి మే 23 ప్రజాజ్యోతి :** రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు వచ్చి రైతులకు అవగాహన కల్పించారు. మండలం లోని కొత్తకొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి విశ్వవిద్యాలయం కళాశాల వరంగల్, భీమదేవరపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ఏ .పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అంశంపై రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. బి. రాజు ప్రొఫెసర్ భూసార పరీక్షలు ,యూరియాను తగ్గించి వాడటం ,నత్రజని ప్రత్యమ్యాలు ,జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్టెను ఉపయోగించాలనీ తెలిపారు. యల్. సుహాసిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ వరంగల్ ఉద్యానవన శాఖ అధికారిని అంతర్గత వ్యవసాయ పంటలను కూడా రైతులు వేసుకోవాలని సూచించారు. మల్చింగ్, డ్రిప్పు , స్ప్రిన్కర్ , కూరగాయలకు పందిరి సాగు, పండ్ల తోటల పెంపకం , పామ్ ఆయిల్ , పండించే విధానాలను రైతులకు వివరించారు.భీమదేవరపల్లి వ్యవసాయ అధికారినీ పద్మ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా జీలుగా పంటను వేసుకుని నేలను రక్షించుకోవాలని ,పి ఎస్ బి జీవన ఎరువు వాడకం రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమలత , ఆర్టికల్చర్ అధికారి సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి, కారోబార్ అనంతుల కృష్ణ,కొత్తకొండ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్‌పై అవగాహన సదస్సు



**పరకాల మే 23 (ప్రజా జ్యోతి) :** పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ డి.ఫణిందర్ శుక్రవారం సందర్శించారు. నూతన కార్యాలయంలో జరుగుతున్న పని విధానాన్ని ఆయన పరిశీలించారు.ప్రజలకు కార్యాలయం ఏర్పాటు చేసిన సౌకర్యలను చూసి పరకాల సబ్ రిజిస్ట్రార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా... ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల్లో కొనసాగుతున్న స్లాట్ బుకింగ్ విధానం జూన్ 2 వ తారీకు నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల్లో అమలు కాబోతుందని తెలిపారు. ఈ పద్ధతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. ఇదే విషయం పై జిల్లా రిజిస్ట్రార్ స్లాట్ బుకింగ్ విధి విధానాల గురించి, బుకింగ్ సమయంలో జాగ్రత్తల గురించి దస్తావేజులేకర్ల కు, ప్రజలకు వివరించారు.ప్రజలకు ఉన్న సందేహాలను పై అవగాహన కల్పించారు.ఇట్టి స్లాట్ బుకింగ్ విధానం లో ప్రజలు గంటల తరబడి కార్యాలయం ఎదుట వేచి ఉండకుండా త్వరితగతిన దస్తావేజు రిజిస్ట్రేషన్స్ అవుతాయన్నారు.ఈ సమావేశంలో పరకాల సబ్ రిజిస్ట్రార్ డి.సుజన్ కుమార్, కార్యాలయ సిబ్బంది , ప్రజలు దస్తావేజులేకర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం మండలం మే 23 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బండారి ఐలమ్మ – మల్లన్న యాదవ్ గార్ల కుమారుడు సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శివ యాదవ్ – హేమలత గార్ల వివాహం పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ ఛైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ ఛైర్మన్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు,కస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ కేంద్రంలో మున్సిప్ కోర్టు ఏర్పాటు చేయాలి

**– సిపిఐ డిమాండ్**



**మరిపెడ, మే 23 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మండల కేంద్రం లో మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు.సిపిఐ మరిపెడ బంగ్లా టౌన్ 5వ మహాసభ నిన్న జరగగా ఆ మహాసభలో రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని,మరిపెడను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని,వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయాలి, మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులపై వేసే టాక్సీలను తగ్గించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంత పేదలకు వర్తింపచేయాలని,పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని అన్నారు.ఈనెల 25న సిపిఐ మండల ఏడవ మహాసభ బంగ్లాలో ఉంటుందని,ఈ సభలకు జిల్లా కార్యదర్శి బి విజయ సారధి,సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పాల్గొంటా రు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,మల్లె పాక యాకన్న,అంజి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ప్రజాజ్యోతి :** దక్షిణ భారతదేశ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో నేడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించారు.నదీ తీరాన దీపారాధన,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## జాతరకు ముస్తాబైన వీర్లపాలెం గంగమ్మ తల్లి దేవాలయం

ఈనెల 25,26న జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి

దామరచర్ల, మే 23,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న గంగమ్మ తల్లి దేవాలయం ఈనెల 25,26వ తేదీలలో జరిగే జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది . ప్రతి





రెండు సంవత్సరాలకు ఓసారి ఆనవాయితీగా జరిగే జాతర ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాలను పూర్తి చేశారు. గ్రామ పొలిమేరలో ప్రవేశం వద్ద వెలిసియున్న గంగమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలు అందుకుంటుంది. అమ్మవారికి ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా జాతరను నిర్వహిస్తూ ఉంటారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. సాంప్రదాయ నృత్యాలతో జాతర నాడు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా చేపడుతారు. జాతర సందర్భంగా గ్రామంలో పలు సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ జాతరకు వీర్లపాలెం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారని భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లం గంగరాజు తెలిపారు.

## అభివృద్ధి ప్రధాతకు అభినందనల వెల్లువ..!

**మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు**

నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):
రాష్ట్ర రోడ్లు భవనాలు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ



మాజీ సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు, చిట్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ హైదరాబాద్ లో మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తాళ్ల వెల్లంల తాజా మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య తో కలిసి ఆయన మంత్రిని గజమాలతోసత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామానాగుళ్ల శివ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షిత్ రెడ్డికి ఘనంగా సన్మానం

చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

చండూర్ మే 23 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా 2 వ సారి నియమితులై డాఎం నాగం వర్షిత్ రెడ్డి. శుక్రవారం బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం




గౌడ్ స్వగృహం కు వచ్చిన సందర్భంగా వర్షిత్ రెడ్డి ని ఘనంగా సన్మానించ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కోశాధికారి పక్కీరు మోహన్ రెడ్డి, బిజెవైఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, బిజెవైఎమ్ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్, బిజెపి పట్టణ కోశాధికారి సాగర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మునుగోడు: మే,23, (ప్రజా జ్యోతి) న్యూస్:
మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీకి చెందిన పందుల గాలయ్య కుమారుడు





అయినా నరసింహ దురదశ శాతం యాక్సిడెంట్లో మరణించడం జరిగింది అందుకుగాను పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, ఎమ్మెల్యే గారి స్ఫూర్తితో బాధిత కుటుంబాని పరమర్శిం చి మ నో ధైర్యాన్ని కోల్పోకుండా తన వంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పందుల పాండు, గిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి, పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పట్టిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు







పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మా రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉధ్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు.వరి ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని, అందువలన ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు వెళ్ళవలసిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వం అవసరమైన వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ అందజేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ రైతు మరియు ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు, ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన, అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. సహజంగా పండిన పంటలలో సారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. కరోనా కారణంగా చావుకు దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు,ప్రజలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చండూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లి కి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు. తాను పండించిన పంటలను నల్గొండ తో పాటు, హైదరాబాదులో అమ్మేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నానని, నల్గొండలో ప్రస్తుతం రెండు స్టాల్స్ నిర్వహిస్తున్నానని, త్వరలోనే హైదరాబాద్లో మరో స్టాల్ ఏర్పాటు చేస్తున్నానని, సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను డబుల్ రేట్ ఇచ్చి కొనేందుకు వినియోగదాలు సిద్ధంగా ఉన్నారని, అందువల్ల రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తానొక్కడినే సేంద్రీయ వ్యవసాయం చేయటమే కాకుండా, గ్రామాన్ని మొత్తాన్ని సేంద్రియ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి,







తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## జిల్లాలో కనుమరుగవుతున్న ప్రభుత్వ పాఠశాలలు

### విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి.!: తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):**
పేదవాడు చదువుకోవాల్సిన ప్రాథమిక విద్య కనుమరుగవుతున్నా పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం నల్గొండ జిల్లాలో సుమారు 298 ప్రభుత్వ పాఠశాలలను మూసివేతకు సన్నద్ధమయ్యారని, ఇందుకు కారణమవు తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్లో మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ను తీర్చిదిద్దవలసిన విద్యాశాఖ అధికారులే ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను నిర్వీణ్యం చేశారన్నారు. విద్యాశాఖ అధికారులు పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రలో భాగంగా నడుచుకుంటున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలోని 298 ప్రభుత్వ పాఠశాలలో మూసివేతకు గురవుతున్నాయంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి తలుచుకుంటే బాధ కలుగుతుందన్నారు.లక్షల రూపాయలు పెట్టి ప్రైవేటు పాఠశాలలలో చదువుకునే స్తోమత లేని పేద విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలని ఆయన



ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలనఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలపొందని ఆయన అన్నారు. ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచన చేసి ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది లేదా విద్యార్థుల కు విద్యనుఅందుబాటులో ఉంచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో చేగొండి మురళి యాదవ్, ఈశ్వర చారి,పున్న రాములు, శ్రీనివాస్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి తగ్గట్టు బోధనా పద్ధతి మెరుగుపరచుకోవాలి..!

**ఆంగ్ల మద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పాలి**

**ప్రాథమిక స్థాయి నుండి ఏ ఐ పట్ల అవగాహన కల్పించాలి**

**జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి**

మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):
మారుతున్న కాలానికి అనుగుణంగా



ఆధునిక,సాంకేతిక బోధనా పద్ధతులు ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని అందుకు ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మిర్యాలగూడ,దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకుని, సమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు, భోజనం సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపరిచి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమమునకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాతృభాష తెలుగులో విద్యార్థులందరూ ధారాళంగా చదవడం రాయడం వంటి నైపుణ్యా లు మెరుగు పరిచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రాథమి స్థాయి పూర్తి అయ్యేనాటికి గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి కి రావాలని, ఆ విధంగా విద్యార్థులను తయారు చేయటం ఉపాధ్యాయులు బాధ్యతగా భావించాలన్నారు.జూన్



6 నుండిఉపాధ్యాయులందరూ బడిబాటలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న బడిఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి నమోదు చేయించాలనిఆదేశించారు. ముఖ్యంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏఐ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) గురించి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఐ ఉపయోగించి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను ఎలామెరుగుపరుచుకోవాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. వారి వెంట మండల విద్యాధికారులు లావూరి బాలు, ఎం బాలాజీ నాయక్, ఆర్ వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరిట నరమేధాన్ని వెంటనే ఆపాలి

- **ఎన్ కౌంటర్ పై సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి**

మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):
ఆపరేషన్ కగార్ పేరిట ఛత్తీస్ ఘడ్ లో జరుగుతున్న నరమేధాన్ని ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నరమేదాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా



ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ,పోలీసు బలగాలను వెనక్కి పిలిపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గం గా చంపడం హేమమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని మావోలు సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్ కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు.అడవిలో ఉన్నవారు ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదన్నారు. వారిని దేశద్రోహులుగా, ఉగ్రవాదులుగా కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు, ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ పర్యటనలో ఉన్న 27 మందిని ఉగ్రవాదులు హత్య చేస్తే,హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకుపట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని ఎద్దేవా చేశారు. ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్ కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చండూరు మే 23 (ప్రజా జ్యోతి):
చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కూతురి వివాహ వేడుకకి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన సాటాపూర్ గ్రామవాసి

– అభినందించిన గ్రామస్తులు



**రెంజల్, మే 23(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో చదివిన వరికుప్పల రాములు తల్లిదండ్రుల ప్రోత్సహముతో అంచెలంచెలుగా 1989 లో కానిస్టేబుల్ గా, 2011 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, తరువాత 2014 సంవత్సరంలో ఏఎస్ఐ గా, 2025 సంవత్సరంలో సిద్దిపేట్ జిల్లాలో పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వరికుప్పల రాములు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగడానికి తల్లిదండ్రులు మరియు అన్నదమ్ముల ఆశీర్వాదం, స్నేహితుల ప్రోత్సాహంతో ఎస్సైగా పదోన్నతి పొందడం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు సాటాపూర్ గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన వరికుప్పల రాములను రాబోయే కాలంలో పై స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**ప్రజాజ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 23** ఖరీఫ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 కిలోల జిలుగ విత్తనాల ధర రూ 4275 ప్రభుత్వం 50% సబ్సిడీతో రూ. 2137.50 కి అందజేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సొసైటీ ఛైర్మన్ ఎర్వల కృష్ణరెడ్డి, నార్ల సురేష్, ఎజాజ్, మోహన్ నాయక్, గంగాధర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## అర్గొండలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ





**రాజంపేట మే 23 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు అర్గొండ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలో ముగ్గు వేసి, లబ్ధిదారులకు పత్రాలను అందజేసిన ఈ కార్యక్రమం పేద ప్రజల ఇంటి కలను సాకారం చేసింది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగినవిధంగా, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించింది. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. దశాబ్దకాలంగా ఇంటి ఆశతో ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు ఇది విశేష ఆనందాన్ని కలిగించింది. పత్రాలు అందుకున్న వారు సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏనుగు విజయ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివయ్య, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, మమత, యువజన నాయకులు భాస్కర్, సాయి వర్మ, సీనియర్ నాయకులు చౌదరి రాజు, సాయిలు, బస్వయ్య, నిమ్మల చంద్రం, తుల రవి, రమేష్, శ్యామ్, రవి, చంద్రం, నరేందర్, పురుషోత్తం, పంచాయతీ సెక్రటరీ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 23.** మాచారెడ్డి మండల కేంద్రం గజ్యా నాయక్ తండ చౌరస్తాలోని శుక్రవారం ఉదయం 6:30 గంటల సమయంలో కారు సిరిసిల్ల వైపు వెళుతున్న క్రమంలో చౌరస్తాలో పార్కింగ్ చేసి ఉన్న నాలుగు బైకులను ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని పోలీసులు వెంటనే అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం ప్రకారం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్లనే యాక్సిడెంట్ కు గురయ్యాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.





## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

– అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





**నిజామాబాద్ కలెక్టరేట్, మే 23 :** గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన ఛాంబర్లో అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 330 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా రవాణా అధికారి ఉమా మహేశ్వరరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల

## నుండి త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలి

– అదనపు కలెక్టర్ (రెవిన్యూ)





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23.** శుక్రవారం సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి, కుప్రియల్, కామారెడ్డి మండలంలోని సారంపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభం కానున్న దృశ్య, అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోతున్నదని, వరి పంట తడిసిపోకుండా ముందస్తుగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ లను వరి పంటపై కప్పివేయాలని తెలిపారు. ఆయన వెంట సంబంధిత తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, కేంద్రాల ఇంచార్జీ లు ఉన్నారు.

## బాధితులకు అండగా మాదిగ సేవా సమితి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 23:** కామారెడ్డి గత కొద్ది రోజుల క్రితం పాల్వంచ గ్రామానికి చెందిన క్యాసంపల్లి నరసింహులు ఇంటి పైకప్పు కూలి తీవ్ర గాయాలతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యుల కోసం మాదిగ సేవా సమితి సభ్యులు తమకు తోచిన సహాయం చేయగా వచ్చిన డబ్బులు 2100/-రూపాయలుపాల్వంచ గ్రామానికి సైదోల్ల లింగం. మరియు మాదిగ సేవా సమితి సభ్యుల చేతుల మీదగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి సహాయం చేసిన మాదిగ సేవా సమితి గ్రూపు సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

## ఏసీబీకి చిక్కిన కోర్టు కానిస్టేబుల్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 23:** కామారెడ్డి జిల్లా కోర్టు లో ఏపీపీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్ నాయక్, అలాగే సంజయ్ కానిస్టేబుల్ ఏసీబీకి చిక్కారు. గతంలో 2018లో ఒ కేసు రిజిస్ట్రేషన్ అయింది. ఆ కేసు ముగించే క్రమంలో బాధితుల దగ్గర 15 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పదివేల రూపాయలు బాధితులు డబ్బులు ఇచ్చే క్రమంలో ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డారు అని అవినీతి నిరోధక శాఖ డిఎస్పి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. తదుపరి విచారణ చేపట్టిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరస్తామని తెలిపారు . అలాగే వారి ఇంట్లో కూడా సోదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈసీ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు

– రాజీవ్ వికాసం అంశాలపై సుదీర్ఘ చర్చ



**రాజంపేట మే 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఈసీ సమావేశంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి బ్యాంకు రుణాల లక్ష్యాలు, ఐబి కార్యక్రమాలపై ఈసీ ఏపీఎం సాయిలు, సమగ్రంగా వివరించారు. గ్రామ సంఘాల పనితీరు, జెండర్ కార్యక్రమాలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, రాజీవ్ యువ వికాసం పథకాల అమలుపై సభ్యులకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణాల లక్ష్యాలను చేరుకునే విధానాలు, గ్రామ సంఘాల ద్వారా సామాజిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, మహిళల అభ్యున్నతికి జెండర్ సమానత్వ కార్యక్రమాల ఆవశ్యకతపై చర్చించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం అమలు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు వచ్చాయి. ఈసీ సభ్యులంతా చురుకుగా పాల్గొని అభిప్రాయాలు వెలిబుచ్చారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 23** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం సభ్యులు సూచించారు. నస్రుల్లాబాద్ మండలంలోని కొచ్చర మైసమ్మ ఆలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఆడపిల్లలు, మహిళలపై వేధింపులు, సైబర్ బ్లాక్‌మెయిలింగ్ వంటి నేరాలను ఎలా నివారించాలనే అంశాలపై వివరించారు. సైబర్ నేరగాల్లో ఉచ్చులో పడితే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో 100 డయల్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మహిళలకు షీ టీం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్ అనిల్, పోలీసు కళాజాత బృందం సభ్యుడు ప్రభాకర్, కానిస్టేబుళు తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు పెద్ద జన్మ విత్తనాలను సాపర చేయండి

– సబ్సిడీపై విత్తనాలను సహకార చేయాలి – పడిగెల రాజేశ్వరరావు



**రామారెడ్డి మే 23 (ప్రజాజ్యోతి)** ఖరీఫ్ సీజన్ కంటే ముందే రాష్ట్రంలో సకాలంలో వర్షాలు వస్తున్నందున వెంటనే సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన జిలుగు పెద్ద జన్మ విత్తనాలను సరఫరా చేయాలని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో సహకార సంఘాల ద్వారా జిలుగు పెద్ద జన్మ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచారని అన్నారు. కానీ అదే కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఏ సహకార సంఘానికి కూడా జిలుగు పెద్ద విత్తనాలు సరఫరా చేయలేదని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా రైతాంగానికి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా రైతులకు అవసరమైన జిలుగు పెజ్జనము విత్తనాలను సరఫరా చేయాలన్నారు అలాగే సన్నమడ్లను కొనుగోలు చేసిన ప్రభుత్వం వెంటనే రైతులకు బోన చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు సేంద్రీయ వ్యవసాయం చేయాలని భారీ ప్రకటనలు ఇచ్చినప్పటికిని కామారెడ్డి జిల్లాలో వరినట్లకు అవసరమైన జిలుగు పెద్దజను విత్తనాలను సరఫరా చేయకపోవడం పట్ల రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమైతుందన్నారు ఇప్పటికైనా ఈ విత్తనాలు సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ సమావేశంల జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్ మాజీ యూత్ అధ్యక్షుడు శివకుమార్ టిఆర్ఎస్ నాయకులు సోనరావు శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25 న జరుగనున్న గ్రామ పాలన

## ఎంపిక పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23.** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష నిర్వహణకు ఇన్విజిలేటర్స్ లకు, పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25 న ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో (అటానమస్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో 402 మంది పరీక్ష రాస్తున్నట్లు, గతంలో వి.ఆర్.ఒ , వి.ఆర్. ఏ. లుగా పనిచేసిన వారు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఫోటోతో కలిగిన గుర్తింపు కార్డ్ వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహనకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. పరీక్ష కేంద్రంలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. పరీక్ష జరుగు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం లను అవసరమైన మందులతో సహా డిప్యూట్ చేయాలని తెలిపారు. పరీక్ష హాలులోకి వెళ్ళే సమయంలో అభ్యర్థులను నిశిత పరిశీలన చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, గాడ్జెస్ అనుమతించబోమని తెలిపారు. ఉదయం గం. 9.30 లకు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు మెయిన్ గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. 10.25 లకు ప్రశ్న పత్రాలు అభ్యర్థులకు పంపిణీ చేయడం, గం.10.30 లకు పరీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. మధ్యాహ్నం గం.1.25 లకు హెచ్చరిక గంట మోగించబడుతుందని, చివరగా గం.1.30 లకు పరీక్ష నిర్వహణ పూర్తయి జవాబు పత్రాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వి. విక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులు సమయానుకూలంగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడకూడదని తెలిపారు. ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్డీఓ వీణ, చీఫ్ సూపరింటెండెంట్ విశ్వ ప్రసాద్, పరిశీలకులు శంకర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

– రైతుల ఖాతాల్లో రూ.9.96 కోట్లు జమ కానున్నట్లు చైర్మన్ శివరాములు





**రాజంపేట మే 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఆర్గొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఈ ఏడాది వందశాతం ధాన్యం కొనుగోళు పూర్తయ్యాయి. ఆర్గొండ సింగిల్ విండ్ చైర్మన్ కంది శివరాములు వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం ఐదు పీపీసీ (పర్చేజ్ సెంటర్)ల ద్వారా 1,203 మంది రైతుల వద్ద నుండి 1,07,397 బస్తాలు ధాన్యం కొనుగోలు చేశారు. ఈ కొనుగోళ్ల ద్వారా సొసైటీ పరిధిలో 42,958 క్వింటాళ్లు రికార్డు కాగా, అన్ని వివరాలను ఆన్లైన్‌లో నమోదు ప్రక్రియ సైతం పూర్తి చేసినట్లు చెప్పారు. మొత్తం రూ. 9 కోట్ల 96 లక్షల పైచిలుకు నగదును రైతుల ఖాతాలలో జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందనీ, ఇప్పటికే చాలామంది రైతులకు నగదు జమ అయినట్లు కూడా తెలిపారు. ధాన్యం విక్రయానికి సహకరించిన రైతులు, సిబ్బంది, హమాలీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాందాస్ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తాటి వెంకటేశం

కొడిపల్లి ప్రజా జ్యోతి మే 23

చిలిపి చెడ్ మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామ ముదిరాజ్



సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు సంఘం అధ్యక్షునిగా తాటి వెంకటేశం ఉపాధ్యక్షులుగా సున్నం రవి కార్యదర్శిగా చింతాటి దామోదర్ క్యాషియర్ తాటి రాజు, తాటి గోపాల్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించిన డీఈవో రాధా కిషన్

కొడిపల్లి ప్రజా జ్యోతి మే23

మండలంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి మెదక్ జిల్లా డీఈవో రాదా కిషన్ పరిశీలించారు ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి



డీఈవో మాట్లాడుతూ టీచర్లందరూ తప్పకుండా ఈ విద్యా సంవత్సరము నుండి నాణ్యమైన విద్యను బోధించాలని చెబుతూ అందుకు అనుగుణంగా ప్రతి టీచర్ కూడా పీరియడ్ ప్లాన్లు తయారు చేసుకోవాలని కచ్చితంగా ప్రతిరోజు క్లాస్ రూమ్ లోకి పీరియడ్ ప్లాన్ తో వెళ్లాలని సూచించారు. ఒకరు,లేక ఇద్దరు, ముగ్గురు, నలుగురు టీచర్లు ఉన్న దగ్గర ఏ విధంగా ప్లాన్ చేసుకోవాలో చెప్పడం జరిగింది. అందరూ లెసన్ ప్లాన్లను వేసవికాలం సెలవులలో తయారు చేసుకోవాలని అదేవిధంగా ఆదివారాలు రెండవ శనివారాలలో ఇతర సెలవు రోజులు వచ్చినప్పుడ తప్పకుండా లెసన్ ప్లాన్ లు తయారు చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని చెప్పారు . కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్ , కోఆర్డినేటర్ ఆంజనేయులు, సిఆర్పిలు ,సెంటర్ బోధన ఆర్పీలు ఎసెన్%శీ%దర్ రెడ్డి, రమేష్, మహిపాల్, మహేష్ ,గోవింద్ నవాజొద్దిన్ ,స్రవంతి, మల్లేశం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ పూజల హరికృష్ణ

చిన్నకోడూర్, మే 20 (ప్రజాజ్యోతి):

మండల పరిధి చంద్లపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ముగల్ల లక్ష్మణ్ హార్ట్ ఏటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు



మీసం. మహేందర్ తో కలిసి చంద్లపూర్ లక్ష్మణ్ నివాసంకు వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హరికృష్ణ మాట్లాడుతూ బాధిత కుటుంబనీకి అన్ని వేళల అండగా ఉంటానన్నారు. అనంతరం భౌతికకాయనికి పార్టీ జెండా కప్పి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మహేందర్,సాంబమూర్తి, శ్రీనివాస్, ప్రవీణ్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్, ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ,సీనియర్ నాయకులు,హరిబాబు, భాస్కర్ గౌడ్, కనకయ్య, శ్రీకాంత్, రాజు,రాజు, కర్రె మధు,గొట్టిపర్తి చందు, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## కోహెడ నూతన తహసిల్దార్‌గా సమీర్ అహ్మద్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ

### -ప్రజలకు పారదర్శక సేవలందించేందుకు కట్టుబడి ఉన్నాను సమీర్ అహ్మద్ ఖాన్

కోహెడ, మే 21 (ప్రజా జ్యోతి):

కొహెడ మండలానికి నూతన తహసిల్దారుగా సమీర్ అహ్మద్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ తహసిల్దార్ దేవేంద్ర పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా, సమర్థంగా సేవలందించేందుకు కట్టుబడి ఉన్నాను అని తెలిపారు.సీనియర్ సహాయకుడు రాములు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని స్వాగతం పలికారు.



## ఏసీబీ కి పట్టుబడ్డ పెద్ద శంకరంపేట్ ఇంచార్జ ఎంపీడీవోవిట్టల్ రెడ్డి...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ

పెద్ద శంకరంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ గా ఇంచార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న విట్టల్ రెడ్డి ఏసీబీకి 15వేల రూపాయలు తీసుకుంటూ పట్టు పడ్డారు. వివరాలు చేసిన పనికి చెక్కు ఇవ్వమని అడిగినందుకు లంచం అడిగిన పెద్ద శంకరం పేట మండల ఇన్చార్జ్ ఎంపీడీవో విట్టల్ రెడ్డి ని శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు..వివరాలు పెద్ద శంకరంపేట పట్టణంలో 2022 23 సంవత్సరంలో గ్రామపంచాయతీ నిధుల నుండి మురికి కాలువలు నిర్మాణానికి రెండు లక్షల 95000 మంజూరు కాగా పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ ఈ పని చేయడానికి ముందుకు వచ్చి పనులు చేపట్టారని తెలిపారు ..ఎందుకుగాను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఒక లక్ష 95 వేల 700 రూపాయలు పనులు జరిగినట్లు ఎంబీ లో నమోదు చేసి చేసి సదరు కాంట్రాక్టర్కు



ఇవ్వగా కాంట్రాక్టర్ తాను చేసిన పనికి చెక్కు మంజూరు చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో విట్టల్ రెడ్డి ని కో రగా 20000 రూపాయలు లంచం ఇస్తేనే చెక్కు ఇస్తానని చెప్పడంతో కాంట్రాక్టర్ 15 వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నారు ..ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులు కాంట్రాక్టర్ పేర్కొన్నారు.. ఈ నెల 20వ తేదీన సదరు కాంట్రాక్టర్ ఏసీబీ ని ఆశ్రయించగా శుక్రవారం ఏసీబీ అధికారులు పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో సదరు కాంట్రాక్టర్ 15000 డబ్బు లంచంగా ఇస్తుండగా పట్టుకున్నారు..ఈ విషయమై ఏసీబీ డిఎస్పి సుదర్శన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదర్ ఇన్చార్జ్ ఎంపీడీవో డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నామని ఎంపీడీవో పై కేసు నమోదు చేసి హైదరాబాదులోని నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నామని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు ..రమేష్ సిబ్బంది

## నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం వరం

### యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్

రాయపోల్ మే 23 ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఈ పథకం యువతకు సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బ్యాంకు సిబిల్ స్కోర్ ఉన్నవారికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగ యువత కొంత గందరగోళానికి గురికావడం జరిగిందని, ప్రస్తుతం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ కి సంబంధం లేకుండానే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండలంలోని ఎంపీడీవో అలాగే బ్యాంక్ అధికారులతో మాట్లాడడం జరిగిందని యువతకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిబంధనల ప్రకారం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు మంజూరు చేయాలని



కోరడం జరిగిందన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజా పాలనలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్,నాయకులు దుర్గ ప్రసాద్,చందు, యాదగిరి,మల్లేష్,నరేష్ ,స్వామి,మర్రికింది స్వామి, కొత్తపల్లి నవీన్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాణం తీసిన అక్రమ సంబంధం

- వికలాంగురాలిని దారుణంగా హత్య చేసిన హంతకుడు
- హతురాలి పై ఉన్న నగల కోసం చంపిన ప్రియుడు
- హత్య చేయడం కోసం కామారెడ్డి జిల్లా నుండి రామయంపేటకు..
- గత వారం క్రితంమే తొనిగండ్లలోహత్య
- చాకచక్యంగా కేధించిన రామాయంపేట పోలీసులు

రామాయంపేట, ప్రజాజ్యోతి, మే 23:

ఈనెల 12 తారీఖున రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో ఒక వికలాంగురాలు మహిళ శవం లభ్యం కావడంతో తొడిగేళ్ల కు చెందిన భూమలింగం ఇచ్చిన సమాచారం మేరకు రామాయంపేట పోలీసులు 38 సంవత్సరాల మహిళా శవాన్ని పరిశీలించగా హతు రాలిని బండతో మోదీ చంపినట్లు గుర్తించారు ఈ విషయమై రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేపట్టి కామారెడ్డి శివాలలో హంతకుడు కొండని రవీందర్ ను అదుపులోనికి తీసుకొని శుక్రవారం విలేకరుల ముందు ప్రవేశపెట్టి రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హతురాలు బ్యాగరి మైసవ్వ గా గుర్తించారు కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాల చెందిన నివాసిగా గుర్తించారు ఆమె కొండని రవీందర్ 35 సంవత్సరాలు బేగరి మైసవతో గత ఆరు నెలలుగా స్నేహంగా ఉంటూ ఆమె వికలాంగురాలు కావడంతో సహకారం చేస్తూ ఇద్దరు మధ్య అక్రమ సంబంధం కొనసాగించడం జరిగింది. కానీ నిందితుడు రవీందర్ ఆమెపై ఉన్న ఆమెపై ఉన్న బంగారాన్ని నగలను కబళించాలని పథకం వేసి ఆమెకు మాయ మాటలు చెప్పి ఈనెల 12వ తారీఖున యాదగిరిగుట్టకు వెళ్లాలని తన సొంత కారులో ఆమెను తీసుకువస్తూ రామయంపేట మండలం తొనిగండ్ల



గ్రామంలోని శివారి అడవిలో ఆమెకు మద్యం తాగించి ఆమె మెడలో ఉన్న స్కాప్ తోనే ఆమె గొంతును గట్టిగా బిగించి తన కారులో తెచ్చుకున్న మెత్తతో ఆమె ముఖంపై నొక్కిన నొక్కి చావలేదని అనుకోని పక్కనే ఉన్న బండరాయితో ఆమె తల ను పగలగొట్టి హత్య చేశాడు తర్వాత తన తో తెచ్చుకున్న ప్లేయర్ తో ఆమెకున్న నగలను కమ్మలు మాటీలు బంగారాన్ని తీసుకొని తన కారులో వెళ్లిపోయి కామారెడ్డి ప్రాంతంలో నగలు అమ్మడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రామాయంపేట పోలీస్ లో భాగంగా నిందితున్ని గుర్తించి అదుపులోనికి తీసుకురావడం జరిగిందని సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు ఈ దర్యాప్తులో కానిస్టేబుళ్లు ఎండి సాజిద్ అలీభాస్కర్ నాగభూషణంరావు సూర్య ప్రకాష్ మహేష్ తదితరులను సిఐ అభినందించారు.

## పెళ్లికి వేళ్లివస్తుండగా తండ్రీకొడుకులకు ప్రమాదం

- ప్రమాదంలో గాయపడిన తండ్రి మృతి
- వికలాంగుడిగా మారిన కుమారుడు
- కుటుంబంలో నిండిన విషాదఛాయలు

రామయంపేట, ప్రజా జ్యోతి, మే 23:

బంధువుల ఇంటికి పెళ్ళికి మెదక్ జిల్లా గుమ్మడిదలకు వెళ్లి వస్తున్న తండ్రి కొడుకులు 18 వ తారీకున బైక్ పై వస్తున్న వీరికి రామంతపూర్ వద్ద ఎదురుగా వస్తున్న డాక్టర్ ఢీకొట్టడంతో కుమారుడు నగేష్ కు ఒక చేయి పూర్తిగా దెబ్బతింటుందో పాటు కాలు చేతులు తీవ్రంగా గాయపడ్డాయి నగేష్ తో వస్తున్న తండ్రి దేశాయ్ పేట నర్సింలు తలకు బలమైన గాయాలు తగ్గడంతో అతని కూడా హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు కానీ తీవ్ర గాయాలు కావడంతో నరసింహులు 23వ తేదీన శుక్రవారం మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అల్లుకున్నాయి కొడుకు తీవ్ర గాయాలపాలై తండ్రి మృతి చెందడం పట్ల పట్టణంలోని పలువురు సానుభూతి వ్యక్తం చేశారు నర్సింలు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు విధి ఆడిన నాటకంలో వారి కుటుంబానికి జరిగిన ప్రమాదం పట్ల పలువురు వ్యక్తం చేస్తున్నారు.



## ఎస్సీ ఎస్టీ ఛైర్మన్ ను కలిసిన డీబిఎఫ్ నాయకులు

చిన్నకోడూర్,మే23(ప్రజాజ్యోతి):

రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సమస్యలపై అత్యాచారాల పైన స్పందించి



పరిష్కారాలు చేస్తున్నటువంటి. ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి. వెంకటయ్య ను సాల్వలతో సన్మానించారు. డిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్, నాయకులు తిరుపతి, సమాజంలోని అణుచువేత అత్యాలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాష్ట్రంలోని జరుగుతున్న హత్యలను తీవ్రంగా పరిశీలించే దిశలో కృషి చేస్తున్నందుకు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి. వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపోల్‌హామే 23 ప్రజా జ్యోతి

రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ వారి



నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. మంత్రి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ నాయకులు పంజాల రవి గౌడ్, పంజాల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో...

### స్పిన్నింగ్ మిల్ గోడ ధ్వంసం కార్మికులకు తప్పిన ప్రాణాపాయం

వర్గల్ మండలం తునికి మక్తా శివారులో శ్రీ సీతారామ స్పిన్నింగ్ మిల్లు కాంపౌండ్ వాల్ అకాల వర్షాలకు ధ్వంసం కాగా,



కార్మికులకు ప్రాణాపాయం తప్పింది. స్పిన్నింగ్ మిల్లులో వందలాదిమంది కార్మికులు పనిచేస్తుండగా, వర్షం ప్రారంభమవడంతో కాంపౌండ్ వాల్ సమీపాన నిలిచారు. అయితే వర్షం తీవ్ర రూపం దాల్చడంతో వారు అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లడ%శీ%, అప్పుడే గోడ కూడడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు 150 మీటర్ల గోడ ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కలిసిన

### ముడికే పరశురాములు యాదవ్

నంగునూరు( ప్రజా జ్యోతి )

నంగునూర్ మండలం నర్మేట గ్రామానికి చెందిన ముడిక పరశురాములు యాదవ్ ఇటీవల జరిగిన ఫంక్షన్ హాల్ కార్యవర్గ ఎన్నికల లో సిద్దిపేట శ్రీ కృష్ణ యాదవ సంఘం ఫంక్షన్ హాల్ డైరెక్టర్ గా ఎన్నిక కావటం జరిగింది. కార్యవర్గ ఏర్పాటు లో భాగంగా శుక్రవారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు ముడిక పరశురాములు కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువ తో సత్కరించడం జరిగింది



## సియంఆర్‌ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే టిఆర్‌ఆర్



**పరిగి, మే 23 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన మహమ్మద్ ఫరూక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో వారి వైద్య ఖర్చుల నిమిత్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సియంఆర్‌ఎఫ్) నుండి మంజూరైన రూ.54,000 చెక్కును పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే తమ ముఖ్య లక్ష్యమని, అవసరమైన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి బ్లాక్ వన్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, మార్కెట్ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ, కుడుముల వెంకటేష్, జగన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల చర్చలకై చేసిన విజ్ఞప్తులను వెంటనే ఆమోదించాలి

- పారా మిలటరీ కార్యకలాపాలను నిలిపివేయలి
- సీపీఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్



**పరిగి, మే 23 (ప్రజాజ్యోతి) :** ఛత్తీస్‌గఢ్‌లో 27మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయడాన్ని సీపీఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్ తీవ్రంగా ఖండించారు. మరణించిన వారిలో మావోయిస్టుల ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు కూడా ఉన్నారని, చర్చలు జరపాలంటూ మావోయిస్టులు పదే పదే విజ్ఞప్తులు చేసినా వాటిని పట్టించుకోకుండా, కేంద్ర ప్రభుత్వం, అలాగే ఛత్తీస్‌గఢ్‌లోని బీజేపీ ప్రభుత్వం రెండూ చర్చల ద్వారా పరిష్కారాన్ని ఎంచుకోకూడదని నిర్ణయించుకున్నాయని పీర్ మహమ్మద్ విమర్శించారు. అందుకు బదులుగా హత్యలు, వినాశనం అనే అత్యంత అమానవీయమైన విధానాన్ని ఆ ప్రభుత్వాలు ఎంచుకున్నాయని, గడువును పునరుద్ఘాటిస్తూ కేంద్ర హోం మంత్రి చర్చలు జరపాల్సిన అవసరం లేదంటూ చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు చూస్తుంటే, మనుష్యుల ప్రాణాలను తీయడాన్ని కూడా ఒక విజయంగా చూసే ఫాసిస్ట్ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని, ఇది ప్రజాస్వామ్య వ్యతిరేకమని, చర్చల కోసం మావోయిస్టులు చేస్తున్న అభ్యర్ధనలను పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా పలు రాజకీయ పార్టీలు, సంబంధిత పౌరులు ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ మావోయిస్టుల రాజకీయాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నప్పటికీ, చర్చల కోసం వారు చేసిన విజ్ఞప్తులను వెంటనే ఆమోదించి, అన్ని పారా మిలటరీ కార్యకలాపాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని సీపీఐ పార్టీ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**దోమ మే 23 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన గట్టు అంజిలయ్య కుమారుడు రాజు వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ లు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి గోపాల్,వి. రాఘవేందర్ రెడ్డి,కె.రాఘవేందర్,పిఏసియస్ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్,కానిస్టేబుల్స్ దస్తగిరి,కేశవులు మరియు బోయిని కిరణ్,రిపోర్టర్ క్రిష్ణ, సండి వెంకటయ్య,కుటుంబసభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోమాక్ ఆధ్వర్యంలో దక్షిణాదిలో అతిపెద్ద ఇండస్ట్రీయల్ మెషినరీ, ఇంజనీరింగ్ ఎక్స్‌పో

- హైటెక్స్‌లో మూడు రోజుల నిర్వహణ





**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి) :** దక్షిణ భారతదేశంలో అతిపెద్ద బీ2బీ ఇండస్ట్రీయల్ మెషినరీ, ఇంజనీరింగ్ ఎక్స్‌పోను హైదరాబాద్‌లోని హైటెక్స్ లో కోయికె కట్టింగ్ అండ్ వెల్డింగ్ ఇండియా లిమిటెడ్ సీఓఓ, డైరెక్టర్ టీ కుమగాయ్ శాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మనీష్ సినా డైరెక్టర్ ఇండోమాక్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 25వ తేదీ వరకు జరగనుందన్నారు.ఈ ఎక్స్‌పోకు ఉదయం పదకొండు నుంచి సాయంత్రం ఆరున్నర వరకు ఉచిత ప్రవేశం కలదన్నారు. ఇది నాలుగో ఎడిషన్ అన్నారు. గతంలో 2022, 2023, 2024 సంవత్సరాలలో నిర్వహించిన మూడు ఎడిషన్లు అనూహ్య విజయాన్ని సాధించాయన్నారు. ప్రతి సంవత్సరం భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలో ముఖ్యంగా జంషెడ్ పూర్, నాగ్‌పూర్, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్,వెల్డింగ్, ఎలక్ట్రికల్,ఇండస్ట్రియల్, ఇంజినీరింగ్ ఉత్పత్తులపై ప్రత్యేకంగా ఏర్పాటైన ఈ ప్రదర్శనలో ఇంజినీరింగ్ ఉత్పత్తులు,సేవలు, హెవీ, లైట్ మెషిన్లు, యంత్రోపకర ణాలు, యాక్సెసరీస్,టూల్స్, సాంకేతిక పరికరాలు, ఇంజినీరింగ్ టూల్స్, అనుబంధ ఉత్పత్తుల సేవలు ఈ ప్రదర్శనలో కలవన్నారు. ముఖ్యంగా అత్యాధునిక సాంకేతికత,ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు,ఆధునిక పరిష్కారాలతో కూడిన విస్తృతమైన ఇండస్ట్రియల్ అప్లికేషన్లను ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. వీటిలో కొన్ని భారత్‌లో మొదటిసారి పరిచయం అవుతున్నాయన్నారు.ఈ సందర్భంగా కోయికె కట్టింగ్ అండ్ వెల్డింగ్ ఇండియా లిమిటెడ్ సీఓఓ, డైరెక్టర్ టీ కుమగాయ్ శాన్ మాట్లాడుతూ.. దేశ, విదేశాల నుంచి 125 పైగా ప్రదర్శకులు పాల్గొంటున్నారని చెప్పారు. ఇది ఇండస్ట్రియల్ మెషినరీ కొనుగోలుదారులు, అమ్మకందారులకు ప్రత్యేకంగా ఉంటుందన్నారు. 750 పైగా లైవ్ మెషిన్లను, 900 పైగా జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు ఈ ప్రదర్శనలో భాగం కావడం ఈ ఎక్స్‌పో ప్రత్యేకత అన్నారు.ఈ మూడు రోజులు దేశం నలుమూలల నుంచి ముఖ్యంగా దక్షిణ భారతదేశం,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గఢ్, ఒడిషా వంటి రాష్ట్రాల నుంచి 18,000 పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ప్రదర్శనలో సుమారు రూ.400 కోట్ల వ్యాపారం జరగనుందన్నారు.ఈ ఎక్స్‌పోలో ప్రముఖ భారతీయ కంపెనీలలో అశ్విని ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీస్, టపారియా టూల్స్ లిమిటెడ్, ట్రాంటర్ ఇండియా,కోయికె కటింగ్ అండ్ వెల్డింగ్,క్రైన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,డీబీ ఎంటర్‌ప్రైజెస్,హాన్స్‌పార్క్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ట్రినిటీ అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెటల్ ఆర్క్,నిపెన్ ఎలక్ట్రికల్, సువేరా ఫ్లూయిడ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, అశ్లోక్ సేఫ్ అర్థింగ్ ఎలక్ట్రోడ్ లిమిటెడ్, ఎసెల్,ఎంసీఎం ఇన్‌స్ట్రుమెంట్స్,ధ్రువ్‌సాఫ్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, జైన్సన్ కేబుల్స్,ఫ్లెక్సోఫిట్ ఎంజిసోల్,పోమ్ సిస్టమ్స్ %ఇ% సర్వీసెస్, సెలెక్ కంట్రోల్, రత్నపార్కి ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్,మెస్సర్ కటింగ్, పానాసోనిక్ కనెక్ట్, కె టెక్ సీఎస్సీ,కాంటినెంటల్, ఇంగికో,ఐడియల్ పవర్, ఎంవీడీ ఫాస్టనర్స్, డైమండ్ కంప్రెసర్,డివైన్ లేజర్, గ్రీవ్స్ కాటన్,ఏషియన్ ఎక్విప్‌మెంట్, కాన్ పవర్ రబ్బర్ ఇండస్ట్రీస్,రిలయాన్ సాఫ్‌టెక్ లిమిటెడ్,స్పార్ప్ టెక్నాలజీ సొల్యూషన్స్, 3డీ లెవిన్ ఇంజినీరింగ్ తదితర సంస్థలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పారామౌంట్ బిల్డింగ్ సొల్యూషన్స్ రమన్ ట్రేడింగ్ డైరెక్టర్ అనీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# గాలివానకు కూలిపోయిన విద్యుత్ స్తంభాలు

- అధికారుల నిర్లక్ష్యంతో మరమ్మత్తులకు నోచుకోని వైనం
- ఒకే గ్రామాన్ని మూడుగా విభజించిన విద్యుత్ శాఖ అధికారులు
- పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం



**తాండూర్ మే 23 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలో గత నెల రోజుల క్రితం వీచిన గాలి వానతో గ్రామానికి ప్రధాన సప్లై గా ఉన్న 30 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ఆ గ్రామంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పలేదు. అంధకారంలోకి వెళ్లిన ఆ గ్రామంలో విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలిక పద్ధతిన మూడు ప్రాంతాల నుండి అంతారం గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే విదంగా ఏర్పాట్లను చేశారు.

ఒకే గ్రామాన్ని మూడు భాగాలుగా విభజించిన విద్యుత్ శాఖ పెద్దేముల మండలం ఘాజీపూర్ గ్రామానికి సరఫరా అయ్యే విద్యుత్తును కొంత భాగం అంతారం గ్రామానికి ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. మరికొంత భాగం తాండూరు పట్టణం ఉప కేంద్రం నుండి సరఫరా చేసే ఏర్పాటు చేశారు. అంతే అప్పటినుండి నేటివరకు కూడ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు గత నెల రోజుల క్రితం గాలివాన బీభత్సానికి కూలిపోయిన స్తంభాలను మరమత్తులో చేయడం కానీ గ్రామంలో విద్యుత్ సరఫరా ఎలా ఉంది అనే దానిపై ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు కనిపించలేవు. గ్రామంలో ఏదో ఒక చోట విద్యుత్ సమస్య తలెత్తడంతో స్థానికంగా ఉండే లైన్మెన్ పై ఒత్తిడి బాగా పెరిగిపోతుంది. అర్ధరాత్రి దాటిన ఈ



ప్రాంతం నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అనే దానిపై ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదును స్వీకరించిన లైన్మెన్ విద్యుత్ సరఫరా కు ఎక్కడ అంతరాయం జరిగింది అనే దానిపై క్షుణంగా పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతారం గ్రామానికి కంట్రోలింగ్ పవర్ మూడు ప్రాంతాలుగా ఉండటంతో ఎక్కడినుండి ఎంతవరకు సరఫరా అవుతుంది అనే దానిపై చాలానే ఇబ్బంది ఉంది. మరి ఇలాగే ఎన్ని రోజులు ఉండాలో కూడా అర్థం కాని పరిస్థితి దాపురించింది. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి గాలివానకు కూలిపోయిన విద్యుత్ స్తంభాల మరమ్మతులు పనులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

**శేరిలింగంపల్లి,మే 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఆరో వార్షికోత్సవం, క్యులినరీ కాన్క్లేవ్ 2025ను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ క్యులినరీ అసోసియేషన్స్ (ఐఎఫ్సీఏ) అధ్యక్షుడు చెఫ్ మంజీత్ సింగ్ గిల్, సోమాజిగూడ లో ఉన్న ది పార్క్ హోటల్‌లో ప్రారంభించారు.తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రూట్స్ టు రోబోట్స్ - ది ఎవల్యూషన్ ఆఫ్ క్యులినరీ క్రాఫ్ట్' అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న సంప్రదాయ వంటలను పరిరక్షించడం, ప్రతి కిచెన్లో, ప్రతి విందులో, ప్రతి అతిథి అనుభవంలో కొత్త దనం, నైపుణ్యం తీసుకురావడమే లక్ష్యమన్నారు. మన చేతుల ద్వారా మన పూర్వీకుల జ్ఞానం కొనసాగుతుందన్నారు. సరికొత్త ఆవిష్కరణల ద్వారా భవిష్యత్తు ఆహార వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. లోకల్ వంటకాలు పర్యాటక అభివృద్ధికి శక్తివంతమైన సాధనాలు అన్నారు. మన కిచెన్లు కేవలం వంట చేసే ప్రదేశాలు మాత్రమే కావని, అవి తరగతి గదులు,ఆలయాలు అన్నారు.అవి జ్ఞానానికి, గౌరవానికి, కొత్త ఆలోచనలకు పునాదులు అన్నారు. జ్ఞానం, నైపుణ్యం, అభిరుచితో వంట చేయాలన్నారు. మన వంటకం మన ప్రత్యేకతని, దానిని సంరక్షించాలని చెప్పారు.ఈ సందర్భంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ ధర్మేంద్ర లాంబా మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఒక వేడుక మాత్రమే కాదని, భవిష్యత్తుకు సిద్ధమైన క్యులినరీ సమాజాన్ని నిర్మించేందుకు ఇది ఒక ఉద్యమం అన్నారు.సంప్రదాయాన్ని పాటిస్తూ గ్లోబల్ బాధ్యతను ఆలింగనం చేసుకునే దిశగా సాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మోనిన్, గోల్డీ, చెఫ్‌మేట్, దమతి ఫుడ్స్, స్ప్రెడర్స్, జీహెచ్‌ఏ, ఎక్సలెంట్, అగ్రోమాచ్ తదితర సంస్థలు వినూత్న ఉత్పత్తులు ప్రదర్శించారు. చెఫ్ సంజీవ్ కుమార్ పాత్రా ప్రత్యక్ష పాక ప్రదర్శన విద్యార్థులు, నిపుణుల మన్ననలు పొందింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్సీఏ ప్రధాన కార్యదర్శి చెఫ్ విజయబాస్కరన్, కోశాధికారి చెఫ్ ఎంఎస్ గుప్తా, బోర్డ్ మెంబర్ చెఫ్ సుధీర్ సిబాల్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ ధర్మేంద్ర లాంబా,రాయల్ రాజస్థాన్ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ విమల్ ధర్, ఇండియన్ కుయిజిన్ కస్టోడియన్ చెఫ్ నిమిష్ భాటియా, స్ట్రాటజిక్ మార్కెటర్ %ఇ% బ్రాండ్ లీడర్ కమల్ కృష్ణన్, అలియాన్స్ ఫ్రాంకైస్ డైరెక్టర్ మాడ్ మిక్వా తదితరులు పాల్గొన్నారు.



Chief Guest Chef Manjit Singh Gill (6th from left), President, Indian Federation of Culinary Associations (IFCA); inaugurating the 6th Anniversary Celebrations & Culinary Conclave 2025; hosted by Telangana Chefs Association (TCA); today at The Park, Somajiguda. (L-R) Guests of Honor Chef Nirrish Bhatia, Indian Cuisine Custodian; Chef Vijayabaskaran, General Secretary, IFCA; Chef Dharmendra Lamba, President, Telangana Chefs Association (TCA); Chef Sudhir Sibal, Board Member, IFCA Presidium; Chef MS Gupta, Treasurer, IFCA Presidium; Ms Maud Miquau, Director Alliance Francaise; Chef Vimal Dhar, President, Royal Rajasthan Chefs Association; graced the occasion. Some of the highlights of the Conclave include topics on Future Kitchens, Rise of Regional Cuisine, Chef Wellness, social media for Chefs; Panel Discussion on "AI – Ruin or Rule the Kitchen"; TCA Culinary League 2025 Launch, Awards, Cultural Showcases by Hospitality Colleges and felicitation of Chefs, Mentors & Partners.

## చందానగర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన యంసిపిఐ

- నాయనమ్మ కుంట వాకింగ్ ట్రాక్ ఎత్తు తగ్గించాలి
- ఓంకార్ నగర్ వాసులను వరద ముంపు నుండి రక్షించాలి
- యంసిపిఐ (యు) ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా



**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా యంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన చందానగర్ మున్సిపల్ కార్యాలయం ముందు దారుణ నిర్వహించారు. ఈ సందర్భంగా యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.... మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తు పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి.ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్,అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి శుక్రవారం యంసిపిఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్



ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు,రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు.చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్,మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న డబ్బాలను తొలగించండి

- రోడ్డుకు ఇరువైపులా డబ్బాల ఏర్పాటుపై మల్ రెడ్డి ఆగ్రహం
- కుంట్లూరు రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి చెందిన నేపథ్యంలో
- అధికారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ నుండి కుంట్లూరు పసుమాముల మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా నిబంధనలు ఉల్లంఘించి యదేచ్ఛగా డబ్బాలు ఏర్పాటు చేసుకొని కొందరు వ్యాపారాలు కొనసాగిస్తున్నారని,దీనికి తోడు తమ డబ్బాల ముందు వారు విక్రయించే వస్తువులను రోడ్ల పైన ఏర్పాటు చేయడం,దీంతో డబ్బాల దగ్గరకు కొనుగోలుకు వచ్చిన వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పైన నిలపడంతో నిత్యం వందలాది వాహనాలు బాటసారులు రాకపోకలు కొనసాగించే ఈ రోడ్డు మార్గం ఇరుకుగా మారుతుందని,తద్వారా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎందరో దుర్మరణం పాలవుతున్నారని, ఇందుకు నిదర్శనం బుధవారం కుంట్లూరు గ్రామంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలు కాగా మరో యువకుడు మృత్యువుతో పోరాడుతున్న సంఘటనే నిదర్శనమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులను





ఆయన కలిసి పరామర్శించారు,ఈ సందర్భంగా ఆయన ప్రమాదం జరిగిన చోటును పరిశీలించి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.హయత్ నగర్ నుండి కుంట్లూరు, పసుమాముల మీదుగా ఓ ఆర్ ఆర్ వరకు రోడ్డు పక్కన ఎవరైనా డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటూ వాహనదారులు బాటసారులకు ఇబ్బందులకు కలిగించకుండా 24 గంటల్లో అక్రమ నిర్మాణాలను, డబ్బాలను తొలగించాలని, నాలాల పై నిర్మాణాలు చేపడితే వాటిని సైతం కూల్చివేయాలని, అవసరమైతే రంగనాథ్ తో తాను మాట్లాడతానని,రేపు వేరే పనులు పెట్టుకోకుండా అక్రమ నిర్మాణాల కుల్చివేతలపై దృష్టి సారించాలని, అవసరమైతే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సహాయం తీసుకోవాలని రెవిన్యూ,మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోవడం తన మనసును కలచి వేసిందని,రోడ్డు భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎవరైనా రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా అండదండలు అందిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు ఇతర అధికారులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పలు సూచనలు చేశారు.

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన కమలానగర్ ఆంధ్ర కేసరి నగర్ కాలనీవాసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలనగర్, ఆంధ్రకేసరి నగర్ పరిసర ప్రాంతాల కాలనీవాసులు తమ కాలనీ సమస్యల పరిష్కారం కోసం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తాము గత 40 సంవత్సరాలుగా అట్టి కాలనీల్లో వేల సంఖ్యలో ఇండ్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల ఒక ప్రైవేటు వ్యక్తి ఆర్.డీ.ఓ. కార్యాలయంలో అట్టి ప్రజలు నివసిస్తున్న స్థలాలు తనకు చెందినవి అని కేసు వేయడం జరిగింది.దానికి ఆర్.డి.ఓ. స్టేటస్ కో ఇవ్వడం జరిగింది.అట్టి విషయం కాలనీ వాసులకు తెలియడం జరిగింది. తమ యొక్క ఇంటి స్థలాల



మీద మీరు ఎలా స్టేటస్ కో ఇస్తారు అని కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు ఆర్.డి.ఓ.దగ్గరకు వెళ్లి ప్రశ్నించడం జరిగిందని, అందుకు ఆర్డిఓ మరోసారి పరిశీలిస్తామని చెప్పారన్నారు. తదనంతరం అట్టి కాలనీవాసులు సుధీర్ రెడ్డి దగ్గరకు వెళ్లి తమ సమస్యలను విన్నవించారు. వారి సమస్యలను సావధానంగా ఆలకించిన సుధీర్ రెడ్డి ఆర్.డి.ఓ కు ఫోన్ చేసి ఇక్కడి ప్రజలు దాదాపు 40 సంవత్సరాల క్రితం ఇండ్లు కట్టుకొని ఉంటున్నారు.అట్టి ఇండ్ల నిర్మాణ పనుల్లో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దానిలో భాగంగా బ్యాంకులు లోన్ కూడా ఇవ్వడం జరిగింది. వారు న్యాయంగా ఇండ్లు కట్టుకొనిఉన్నారు. ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని తెలిపారు. అందురు ఇండ్లకు యజమానులు అని తెలిపారు.ఎవరో కబ్జా పెట్టాలని దురుద్దేశంతో వచ్చి మిమ్మల్ని తప్పుదోవ పట్టించారు అని తెలిపారు. అనంతరం కాలనీవాసులను ఉద్దేశించి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళనలకు గురికావొద్దు అని హామీ ఇచ్చారు.త్వరలోనే ఇట్టి కాలనీలు పర్యటిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిహెచ్.భాస్కర్ చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినీ మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రాజకీయ రంగంలో మరింతగా రాణించి ఉన్నత పదవులు అలంకరించాలని భాస్కర్ చారి ఆకాంక్షించారు.

# మానవత్వం చాటుకున్న పోలీస్

## శభాష్ పోలీస్

జగిత్యాలటౌన్, మే23, ప్రజాజ్యోతి



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడలి వద్ద విధులు నిర్వహిస్తున్న రాజేష్ గౌడ్ ఒక వృద్ధురాలు నడిచి వెళుతున్న సమయంలో రోడ్ దాటడం లో ఇబ్బందులు పడటాన్ని చూసి వృద్ధురాలు దగ్గరికి వెళ్లి చేయి పట్టుకొని రోడ్ దాటించి తను ఎక్కడికి వెళ్ళాలి అని తెలుసుకొని ఆ అమ్మని తన స్వంత డబ్బులతో ఆటోలో పంపించి శభాష్ పోలీస్ అనిపించుకున్నాడు.

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,మే 23,(ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో మరియు కోనాపూర్,





తిప్పన్నపేట గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు అధైర్య పడవద్దు అని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి చర్యలు తీసుకున్నాం అని అధికారులతో మాట్లాడానని తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్వో శ్రీనివాస్ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మల్లారెడ్డి మాజీ ఏయంసి ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి పెండెం రాములు బాల ముకుందం కోల శ్రీనివాస్ గంగారెడ్డి అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాబేలు ఆకారంలో పులగంధ

## ఆకర్షణీయంగా తిలకిస్తున్న కాలనీవాసులు

జగిత్యాల, మే 23,(ప్రజాజ్యోతి)



జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ కు చెందిన సిరికొండ విష్ణు స్థానిక రైతుబజార్ కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేయగా తాబేలు ఆకారంలో ఉన్న పులగంధ చూసి ఆశ్చర్యానికి గురయ్యారని మా ప్రతినిధికి తెలిపారు. ఈ తాబేలు ఆకారంలో పులగంధ కట్ చేసి కూర చేసుకుందాం అంటే మనసు ఓప్పక అలాగే ఉంచాను అని తెలిపారు. అపర ఏకాదశి సందర్భంగా విష్ణు మూర్తి ప్రీతి ప్రత్యమైన తాబేలు ఆకారం లభించడం మాకు అదృష్టం అని చెప్పి సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలకు 51 లక్షల రూపాయలు మంజూరు

రాయికల్ మే 23 (ప్రజా జ్యోతి)

అల్లిపూర్ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి వర్షాలు పడితే నడవలేని స్థితిలో రోడ్లు ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు నాయకులను విన్నవించుకున్న స్పందన లేకపోవడంతో గ్రామస్తులు రాయికల్ మండల మాజి కో అప్షన్ మెంబర్ యం.ఏ.మోఖీద్ దృష్టికి తీసుకెళ్లగా మోఖీద్ గ్రామంలోని పలు విధులలో ఉన్న ప్రధాన రహదారుల మరియు డ్రైనేజీల సమస్యలను ఎమ్మెల్యే తో వివరించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే స్పందించి 41 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు 10 లక్షల రూపాయలు డ్రైనేజీలకు నిధులు మంజూరు చేసారు మంజూరు అయిన పనులు మోఖీద్ ఆధ్వర్యంలో దాదాపు 26 లక్షల రూపాయల పనులు పూర్తి అయ్యాయి మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మోఖీద్ మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామన్ని ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుంటాం ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో పరిష్కరించుకుంటాం అలాగే అభివృద్ధిలో ముందుంటాం మిగిలిన పనులు త్వరలో ఎమ్మెల్యే ప్రారంభిస్తారు అన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అభినందిస్తున్నారు డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అని చాల సార్లు చెప్పారు అన్న విదంగా పనులు కూడా జరుగుతున్నాయి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి స్వయానా దగ్గరుండి పనులను చేయిస్తున్న మోఖీద్ కు అభినందిస్తూ హర్షిస్తున్నారు. గ్రామంలో యువకులు సీసీ రోడ్డు ఫోటోలను వాట్సాప్ గ్రూపులలో రోడ్డుకు ముందు రోడ్డు వేసిన తర్వాత ఫోటోలను పెట్టు సంతోషాన్ని వ్యక్తం చేస్తు వారి యొక్క ఫోన్లలో స్టేటస్ పెడుతున్నారు అల్లిపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న ఏమ్మెల్యే సంజయ్ కుమార్ కు సహకరిస్తున్న మోఖీద్ కు గ్రామ ప్రజలు యువకులు నాయకులు అభినందిస్తున్నారు. %జుఅఎ



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో అపర ఏకాదశి సందర్భంలో ప్రత్యేక కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్,మే23,ప్రజాజ్యోతి:

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు.

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏనిమిదవ శుక్రవారం తేదీ: 2025 మే 23 వ తారీకు శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం ను పఠించారు మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం ను సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారి కి సమర్పించిన ఒడి బియ్యాన్ని ప్రసాధంగా మాతలకు విచ్చేసినటువంటి భక్తులకు సమర్పించబడతాయని తెలిపారు అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం



సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొంది సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్,



అర్చకుల,చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, లత, లక్ష్మి 'తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

**-అన్నీ తానై స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**-నిరంతరం అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు చేస్తూ భక్తులకు సులభంగా మాల విరమణ,దర్శనం అయ్యేలా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ**

జగిత్యాల, మే 23,(ప్రజాజ్యోతి)



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు, ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా, అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అంతేకాక, భక్తులతో స్వయంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని, అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# లేడీ హోంగార్డు ను సన్మానించిన ఎమ్మెల్యే

చొప్పదండి, మే 23(ప్రజా జ్యోతి): హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా గురువారం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వృద్ధ భక్తురాలు



బండారి శంకరమ్మ అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే లేడీ హోంగార్డు కేసరి స్వరూప తన భుజాలపై మోసుకెళ్లి 108 లో జగిత్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లేడీ హోంగార్డును శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా నగదు అందించారు. ఆయన వెంట కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద్

**ఏక రూప దుస్తులు తయారీ కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు దుర్గ ప్రసాద్ 2025మే 23 శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలో పర్యటిస్తూ రెండవ దశలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాలు ప్రరిశీలించారు**

జగిత్యాల్ టౌన్,మే 23,(ప్రజాజ్యోతి)

జగిత్యాల లోని వాల్మీకి ఆవాసం గెజిటెడ్ హెడ్మాస్టర్ల గొల్లపల్లి ఎండపల్లి వెల్గటూర్ ధర్మపురి మండలాల్లో ప్రాథమిక స్థాయిలో బోధించుచున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి హెడ్మాస్టర్లను ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ హెడ్మాస్టర్లు పాఠశాల బాధ్యతను పూర్తిగా వహించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు కార్యోన్ముఖులను చేయాలని సకాలంలో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇట్టి శిక్షణలో నేర్చుకున్నటువంటి అదేవిధంగా ఇతరుల ద్వారా పంచుకున్న కొత్త విషయాలను విద్యార్థులందరికీ పాఠశాలల్లో అమలు చేస్తూ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మించేలా కృషి చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ బలోపేతం చేయాలని, విద్యార్థులకు ఎట్టి అసౌకర్యం లేకుండా కొత్త కొత్త టీచింగ్ ప్రాక్టీస్ ద్వారా విద్యను అందించాలని



సూచించారు. అనంతరం గొల్లపల్లి మండలంలోని చిలువకోడూరులో స్వశక్తి మహిళల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యంగా చక్కగా సకాలములో దుస్తులు కుట్టి బడులు తెరిచే నాటికి ముందుగానే అందించాలని పలు ప్రశ్నలు వేసి మహిళలకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము కరీంనగర్ జిల్లా డైట్ ప్రిన్సిపల్ మొండయ్య జిల్లా కోఆర్డినేటర్లు, ఆయా మండలంలోని విద్యాధికారులు ఏపీవో రమణ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో

## పుస్తె మట్టెలు పంపిణీ

కొనరావుపేట: మే.23(ప్రజా జ్యోతి)



కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన జాగిరి ఎల్లవ్వ -అంజయ్య పాడి రైతు కుమార్తె వివాహానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు 225 రోజులకు గాను 225 లీటర్ల పాలు కేంద్రానికి తీసుకురావడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జిన్నా అనిల్ ఎనగంటి దేవరాజ్ జిన్న సత్తయ్య అలిపిరి అంజయ్య ఉన్నారు పుస్తె మట్టెలు పంపిణీ చేసిన కరీంనగర్ డైరీ చైర్మన్ మరియు మేనేజర్ సూపర్వైజర్ కు ధన్యవాదాలు తెలిపారు

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జూన్ 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం**

**కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలి**

**భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే – 23:

రానున్న 3 నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూన్ 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని, వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.



# నిర్దేశిత గడువు లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ మే 23 (ప్రజా జ్యోతి)

రైస్ మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలోని లోని మిథీలా ఇండస్ట్రీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లులో వద్ద ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని, ఎక్కడ ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించి సీ.ఎం.ఆర్. రైస్ ను నిర్దేశిత గడువు లోగా సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# యువతి వివాహానికి అండగా ప్రెస్ క్లబ్

## తల్లిదండ్రులు లేని ఆడబిడ్డకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేత

ఎల్లారెడ్డిపేట, (ప్రజాజ్యోతి) మే 23.

తల్లిదండ్రులు లేని ఓ ఆడబిడ్డ పెండ్లి సందర్భంగా



పుస్తె మట్టలను వితరణ చేసి ఔదార్యం చాటుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది అర్పిత తండ్రి 20 ఏండ్ల క్రితం, తల్లి నాలుగేండ్ల క్రితం చనిపోయారు. దీంతో అర్పిత ఒంటరి అయి బీడీలు చుడుతూ బ్రతికింది. తన పెళ్లిని జరిపించాలని బంధువులు తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లి గ్రామానికి చెందిన జగన్ తో సంబంధం కుదిర్చి వివాహాన్ని శుక్రవారం జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా మానవీయత హృదయంతో జనంకోసం జర్నలిస్టులు అనే నినాదంతో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు, చీర వితరణ చేయడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, కులేర్ కిషోర్, బుర్క, బాబ్జి, సయ్యద్ షరీఫ్, చంద్రమోహన్ రెడ్డి, రవికాంత్, శ్రీ రామోజీ ప్రవీణ్, రవికాంత్, శ్రీ రామోజీ శేఖర్, సురేష్ యాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడెపు.చిట్టెమ్మ కు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :



శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్, మారుతీ నగర్ కి చెందిన ఆడెపు.చిట్టెమ్మ (75),ఈ రోజు ఉదయం వారి స్వగృహం లో అనారోగ్యం తో మృతి చెందారు. మృతదేహాన్ని భూక్యా.సురేష్ నాయక్ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం. శేశిరెడ్డి ,వెంపటి.కోటయ్య,ఉపేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడు గ్రామానికి చెందిన



తప్పెట్ల పెద్ద వెంకన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహం మరిపెడ బంగ్లాలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో పార్టీ నాయకులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ్ లాల్, సత్యనారాయణ రెడ్డి, చాపల యాదగిరి రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, కుడితి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవాలి

### బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

### క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

టేకులపల్లి,మే23,ప్రజాజ్యోతి: మండలం లోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునా గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ,అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ చే 40 మంది క్షయ వ్యాధి బాధిత మందులు వాడుతున్న రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా





వైద్యాధికారి మాట్లాడుతూ అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం,చికెన్ చేపలు గుడ్లు పన్నీరు పాలు,పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వీరిలాగే సమాజంలోని పారిశ్రామిక వేత్తలుధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, సూపర్వైజర్ నాగు, బండి వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు...

**కొత్తగూడెం( కలెక్టరేట్), మే 23,ప్రజా జ్యోతి:**
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని,వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు.కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని,పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు.అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్బోధించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత,రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి,రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని





రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పాండురంగాపురంలో పర్యటించి కోటి రూపాయలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాండురంగాపురం ఖమ్మం నగరానికి దూరంగా ఉండేదని, నేడు కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలో కలిసిపోయిందని అన్నారు. రెండు, మూడవ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేయాలని అన్నారు. రోడ్డు వెడల్పు, డ్రైయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ప్రజలను ఒప్పించి చేయని పక్షంలో నగరవాసులు వరదల సమయంలో మరొకసారి ఇబ్బందులకు గురవుతారని మంత్రి తెలిపారు.50 సంవత్సరాల కాలం ఖమ్మం నగరం అభివృద్ధిని అంచనా వేస్తూ అవసరమైన త్రాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పన చేయాలని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. పాండురంగాపురం ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు పెంచుకుంటే మనకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆటంకాలను అధిగమించాలని అన్నారు. డ్రైయిన్ నిర్మాణ పనులకు వెంటనే పెగ్ మార్కింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి కాకుండా చూడాలని అన్నారు.నగరంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రౌండింగ్ కావాలని, ప్రభుత్వం విడుదల చేసే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి సరఫరా కోసం మరో 220 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.ఖమ్మం నగరానికి చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని, రైల్వే కనెక్టివిటీ ఉందని, మంచి వైద్య సదుపాయాలు, విద్యా సంస్థలు ఏర్పడ్డాయని, వైద్య కళాశాల, స్టేడియం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు.మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలి అనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలంతా సోదరుల్లా కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, కార్పొరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

### పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు




సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు.ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా,మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందేనా..?

### నిజమైన అర్హులకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు న్యాయబద్ధంగా లేదు

### గ్రామ కమిటీలు సిఫారసు చేసిన లిస్టుని రీ ఎంక్వయిరీ జరపాలి

### నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మొదటి దఫాలో మంజూరు చేయకపోతే ఉద్యమం తప్పదు

### బిఎస్పి చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్

చర్ల, మే23, ప్రజాజ్యోతి:
ఇందిరమ్మ ఇళ్ల నియామకంలో గ్రామ కమిటీలు ఇచ్చిన లిస్టు నిజమైన నిరుపేదలకు అన్యాయం చేసే విధంగా ఉందని, చర్ల మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కొండా చరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చర్ల మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూడో దఫాలో కేటాయించవలసిన వ్యక్తులకు మొదటి దశలోనే కేటాయించడం సరైంది కాదని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా పేదలకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని స్థానిక



ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గుర్తించాలని కోరారు. తక్షణమే రాజకీయాలకతీతంగా నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని తెలియజేశారు. లేకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ కోశాధికారి పంబి కుమారి, పార్టీ మండల ఈసీ మెంబర్స్ ఏకుల వెంకటేశ్వర్లు, గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగూడెం సెక్టార్ అధ్యక్షులు రాజు, కుదునూరు సెక్టార్ అధ్యక్షులు వర్షిక త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### నూతన ఎమ్మెల్సీ దయాకర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం

### మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్

ఆళ్ళపల్లి, మే23, ప్రజాజ్యోతి:
మే 25 ఆదివారం పుణ్యక్షేత్రం



భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిథులు, వక్తలుగా తెలంగాణ రాష్ట్ర, జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్నట్లు, మాల మహానాడు భద్రాద్రి జిల్లా కార్యదర్శి పరమ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయల సూచనల మేరకు భద్రాచలం కేకే ఫంక్షన్ (ఏసి) హాల్లోని జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో దేశవ్యాప్తంగా రాజ్యాంగం, క్రైస్తవులు, ముస్లింల వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాలు అసమానతల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎమ్మెల్సీ, డాక్టర్ దయాకర్ ఆధ్వర్యంలో ఆర్టికల్ 14,15, 17,19,25,26 చట్టాలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని హరిజన గిరిజన వెనుకబడిన మైనార్టీ వర్గాల ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కూసుమంచి మే 23 ప్రజా జ్యోతి
పాలేరు సాగర్ కాలువ వద్ద జరుగుతున్న యూటీ పనులను తెలంగాణరెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు.





మంత్రి గత సెప్టెంబర్ 1న వచ్చిన అకాల వరదలకు పాలేరు లో సాగర్ కాలువకు గండ్లు పడటంతో యూటీ పూర్తిగా కూలిపోయింది. కాగా మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అధికారులు పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకస్మాత్తుగా పనుల పరిశీలనకు వచ్చారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తి వర్షాకాలం వచ్చేసరికి మొత్తం పనులు పూర్తి చేయాలని వచ్చే 15 నుండి 20 రోజుల్లో 24 గంటలు రెండు షిఫ్టు పని జరిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అనంతరం పాలేరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి మే 23 ప్రజా జ్యోతి
రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నవదంపతులను ఆశీర్వాదించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ముద్రబోయిన శ్రీకాంత్- రజిత వివాహ కార్యక్రమం స్థానిక స్టార్ గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముందుగా స్టార్ గార్డెన్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, సూర్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, ముద్రబోయిన సత్యనారాయణ, వడ్డియా సెట్రామ్ నాయక్, సుధాకర్ రెడ్డి, బానోతు రవి నాయక్, ఐతగాని ప్రభాకర్, బెజవాడ శ్రీకాంత్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



# నేడు మెగా జాబ్ మేళా

- వేలాదిగా తరలివచ్చి- జయప్రదం చేయండి
- వైరా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం
- 80 కంపెనీల ప్రతినిధులతో జాబ్ మేళా
- వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరా ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లా వైరాలో నేడు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కోరారు. వివిధ మండలాల్లో పలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మెగా జాబ్ మేళా పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గ గడ్డమీద రేవంత్ రెడ్డి అడుగు పెట్టడం వైరా నియోజకవర్గం అభివృద్ధికి గొప్ప మలుపు అని, ప్రపంచంలో ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో ఒకేసారి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా గోదావరి నీళు వదలడం చారిత్రక ఘట్టంగా రాష్ట్రంలో వైరా నియోజకవర్గ చరిత్రలో స్వర్ణ అక్షరాలతో లెక్కించబడే రోజుగా నిలిచిపోతుందన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఈ జాబ్ మేళాలో 80 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఏడో తరగతి ఎనిమిదో తరగతి తొమ్మిదో తరగతి పదో తరగతి ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులు కూడా ఉపాధి కోసం ఉద్యోగం కోసం ఆసక్తి ఉన్న వారందరూ అర్హత కలిగిన సర్టిఫికెట్లు ఐదు సెట్లు తీసుకొని హాజరు కాగలరు.

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య



శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.

## పిల్లాడిని అడ్డు తొలగించుకునే కుట్ర

### బావిలో పడేసి చంపేసిన తల్లి రాక్షసి

సిద్దిపేట,మే 23(ప్రజాజ్యోతి): అమ్మ ప్రేమను పంచాల్సిన ఓ తల్లి కన్న బిడ్డను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. 80 రోజుల పసికందును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోలీసులు గురువారం వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకును అపహరించారని ఆ తల్లి కథ అల్లింది. పోలీసులను సైతం తప్పుదోవ పట్టించింది. చివరికి పోలీసుల ఎదుట తానే హత్య చేసినట్లు- ఒప్పుకుంది. దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ శ్రీమాన్, నంగునూరు మండలం నర్మెట్టకు చెందిన కవితకు మూడేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. వీరు పుల్లూరులోనే నివాసం ఉంటున్నారు. శ్రీమాన్ ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని, అతని అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి ఉంటున్నారు. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులకు గురి చేస్తుండటంతో కవిత భర్తతో విడిపోవడానికి సిద్ధపడింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న పసికందును బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లారని చెప్పి, అందరిని తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్ జరిగినట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చివరికి తల్లే హత్య చేసినట్లు- గుర్తించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది.
ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.



## అవును నేనే లేఖ రాసా..

మొదటిపేజీ తరువాయి..



పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్‌కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

## రష్యాకు భారత.. ఎంపీల బృందం

మొదటిపేజీ తరువాయి..

గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో



చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజేష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్థిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో



డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారధ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి..

'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో




మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

మొదటిపేజీ తరువాయి..

సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి..

కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967